रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. २७.००
Price Rs. 27.00
మూల్యము : రూ. 27.00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | बुधवार | १ फिब्रवरि, २०१७/१२ | माघ | खंण्ड २४ |
| No.1 | New Delhi | Wednesday | 1 February, 2017/12 | Magh | Vol. 24 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | బుధవారము | 1 ఫిబ్రవరి, 2017/12 | మాఘ | సంపుటము 24 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 4th January, 2017/Paush, 1938 Magh.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Electricity Act, 2003 [Act No.36 of 2003], (2) The Limited Liability Partnership Act, 2008 [Act No.6 of 2009] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# పరిమిత దాయిత్వ భాగస్వామ్య చట్టము, 2008.

(2009లోని 6వ చట్టము)

[7 జనవరి, 2009]

పరిమిత దాయిత్వ భాగస్వామ్యములను రూపొందించి, క్రమబద్ధంచేయుటకు మరియు దానికి సంబంధించిన లేక వాటికి ఆనుషంగికమైన విషయముల కొరకును నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణ రాజ్యపు యాభై తొమ్మిదవ సంవత్సరములో, పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

## అధ్యాయము - I

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును పరిమితదాయిత్వ భాగస్వామ్య చట్టము, 2008 అని పేర్కొనవచ్చును.

(2) ఇది యావత్ భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును:

అయితే, ఈ చట్టపు వేరువేరు నిబంధనలకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును. ఈ చట్టము ప్రారంభమున ఏదేని అట్టి నిబంధనకు గల అట్టి నిర్దేశమును ఆ నిబంధన అమలు లోనికి వచ్చుటకైన నిర్దేశముగా అన్వయించబడవలెను.

నిర్వచనములు.

2.(1) ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరబడిననే తప్ప,-

(ఎ) "చిరునామా" అనగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామికి సంబంధించి-

(i) ఒకవ్యక్తి అయినపుడు సామాన్యముగా అతని నివాసపు చిరునామా; మరియు

(ii) నిగమ నికాయము అయినపుడు, దాని రిజిస్ట్రీకృత కార్యాలయము యొక్క చిరునామా అని అర్థము;

1961లోని 25వ చట్టము.

(బి) "అడ్వకేటు" అనగా అడ్వకేట్ల చట్టము, 1961 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ఎ)లో నిర్వచింపబడినట్టి అడ్వకేటు అని అర్థము;

1956లోని 1వ చట్టము.

(సి) "అప్పిలేటు ట్రిబ్యునలు" అనగా కంపెనీల చట్టము, 1956 యొక్క 10.ఎఫ్.ఆర్. పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ కంపెనీ శాసనిక అప్పిలేటు ట్రిబ్యునలు అని అర్థము;

1956లోని 1వ చట్టము. (డి) "నిగమ నికాయము" అనగా కంపెనీల చట్టము, 1956 యొక్క 3వ పరిచ్ఛేదములో నిర్వచించబడినట్టి కంపెనీ అని అర్థము; మరియు దానిలో ఈ క్రిందివి చేరి ఉండును-

(i) ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము;

(ii) భారత దేశము వెలుపల నిగమిత మొనర్చబడిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము; మరియు

(iii) భారత దేశము వెలుపల నిగమిత మొనర్చబడిన కంపెనీ.

కాని ఈక్రిందివి చేరి ఉండవు-

(i) ఏకైక కార్పొరేషను;

(ii) ప్రస్తుతము అమలునందున్న ఏదేని శాసనము క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని సహకార సంఘము; మరియు

1956లోని 1వ చట్టము. (iii) ఏదేని ఇతర నిగమనికాయము (కంపెనీల చట్టము, 1956 యొక్క 3వ పరిచ్ఛేదములో నిర్వచించబడిన కంపెనీ కానిది లేదా ఈ చట్టములో నిర్వచింపబడిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కానిది) దీని విషయములో కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచవచ్చును;

(ఇ) "వర్తకము" ఇందులో ప్రతి వ్యాపారము, వృత్తి, సేవ మరియు ఉపజీవిక చేరి ఉండును;

1949లోని 38వ చట్టము. (ఎఫ్) "ఛార్టర్డు అకౌంటెంటు" అనగా ఛార్టర్డు అకౌంటెంట్ల చట్టము, 1949 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో నిర్వచింపబడినట్టి ఛార్టర్డు అక్కౌంటెంటు మరియు ఆ చట్టము యొక్క 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు చేయుటకైన ధ్రువపత్రమును పొందిన ఛార్టర్డు అక్కౌంటెంటు అని అర్థము;

1980లోని 56వ చట్టము. (జి) "కంపెనీ కార్యదర్శి" అనగా కంపెనీ కార్యదర్శుల చట్టము, 1980 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి)లో నిర్వచించబడినట్టి కంపెనీ కార్యదర్శి మరియు ఆ చట్టము యొక్క 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు చేయుటకై ధ్రువపత్రమును పొందిన కంపెనీ కార్యదర్శి అని అర్థము;

1959లోని 23వచట్టము. (హెచ్) "కాస్ట్ అక్కౌంటెంటు" అనగా కాస్ట్ మరియు వర్క్స్ అక్కౌంటెంట్ల చట్టము, 1959 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో నిర్వచింపబడినట్టి కాస్ట్ అక్కౌంటెంటు మరియు ఆ చట్టము యొక్క 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు చేయుటకై ధ్రువపత్రమును పొందిన వ్యక్తి అని అర్థము;

(ఐ) "న్యాయస్థానము" ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమునకు సంబంధించి అనగా 77వ పరిచ్ఛేదపు నిబంధనలను అనుసరించి అధికారితా పరిధి కలిగిన న్యాయస్థానము అని అర్థము;

(జె) "పదాభిధానము చేయబడిన భాగస్వామి" అనగా 7వ పరిచ్ఛేదమును అనుసరించి అట్లు పదాభిధానము చేయబడిన ఎవరేని భాగస్వామి అని అర్థము;

1932లోని 9వ చట్టము.

(కె) "ప్రతిపత్తి" అనగా నిగమనికాయము అని అర్థము మరియు ఇందులో భారత భాగస్వామ్య చట్టము, 1932లోని 18, 46, 47, 48, 49, 50, 52 మరియు 53వ పరిచ్ఛేదముల నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఫర్మ్ చేరిఉండును;

(ఎల్) "ఆర్థిక సంవత్సరము" అనగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు సంబంధించి ఒక సంవత్సరపు ఏప్రిల్ మొదటి రోజు నుండి తదుపరి సంవత్సరపు మార్చినెల 31వ రోజు వరకు గల కాలావధి అని అర్థము:

అయితే, ఒక సంవత్సరపు సెప్టెంబరు 30వ రోజు తరువాత నిగమిత మొనర్చబడిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము విషయంలో తదుపరి సంవత్సరపు మార్చి 31వ రోజుతో ముగియు ఆర్థిక సంవత్సరము అని అర్థము;

(ఎమ్) "విదేశీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యము" అనగా భారత దేశము వెలుపల రూపొందించబడిన, నిగమిత మొనర్చబడిన లేదా రిజిస్టరు చేయబడినట్టి మరియు భారత దేశములోపల వర్తక స్థలమును స్థాపించుకొనినట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము అని అర్థము;

(ఎన్) "పరిమిత దాయిత్వ భాగస్వామ్యము" అనగా ఈ చట్టము క్రింద రూపొందించబడిన మరియు రిజిస్టరు చేయబడిన భాగస్వామ్యము అని అర్థము;

(ఓ) "పరిమిత దాయిత్వ భాగస్వామ్య కరారు" అనగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామ్యముల మధ్య లేదా సదరు భాగస్వామ్యమునకు మరియు దాని భాగస్వాముల మధ్య ఏదేని వ్రాతపూర్వకమైన కరారు అని అర్థము. అది భాగస్వాముల పరస్పర హక్కులు మరియు కర్తవ్యములు, మరియు సంస్థకు సంబంధించి భాగస్వాముల హక్కులు మరియు కర్తవ్యములను నిర్ధారించును;

(పి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామికి సంబంధించి "పేరు" అనగా-

(i) ఒకవ్యక్తి అయినపుడు ఆయన ముందు పేరు, మధ్య పేరు మరియు ఇంటి పేరు; మరియు

(ii) ఒక నిగమ నికాయము అయినపుడు దాని రిజిస్టరు చేయబడిన పేరు అని అర్థము;

(క్యూ) పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు సంబంధించి "భాగస్వామి" అనగా పరిమిత దాయిత్వ భాగస్వామ్య కరారుననుసరించి పరిమిత దాయిత్వ భాగస్వామ్యములో భాగస్వామి అయిన ఎవరేని వ్యక్తి అని అర్థము;

(ఆర్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

1956లోని 1వ చట్టము.

(ఎస్) "రిజిస్ట్రారు" అనగా కంపెనీల చట్టము, 1956 క్రింద కంపెనీలను రిజిస్టరు చేయు కర్తవ్యమును నిర్వర్తించే రిజిస్ట్రారు లేదా అదనపు రిజిస్ట్రారు, సంయుక్త రిజిస్ట్రారు, ఉప-రిజిస్ట్రారు లేదా సహాయ రిజిస్ట్రారు అని అర్థము;

(టి) "అనుసూచి" అనగా ఈ చట్టమునకు గల అనుసూచి అని అర్థము;

1956లోని 1వ చట్టము

(యు) "ట్రిబ్యునలు" అనగా కంపెనీల చట్టము, 1956 యొక్క 10ఎఫ్. బీ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ కంపెనీ శాసనిక ట్రిబ్యునలు అని అర్థము;

1956లోని 1వ చట్టము.

(2) ఈ చట్టములో ఉపయోగించబడి, నిర్వచించబడని పదములు మరియు పద బంధములకు కంపెనీల చట్టము 1956లో నిర్వచింపబడి అందు వాటికి ఈయబడిన అర్థములనే కలిగి ఉండవలెను.

## అధ్యాయము - 2
## పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క స్వభావము.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిగమ నికాయముగా ఉండుట.

3.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిగమ నికాయముగా ఉండి ఈ చట్టము క్రింద రూపొందించబడి మరియు నిగమితమొనర్చబడవలెను మరియు అది తన భాగస్వాముల నుండి ప్రత్యేక శాసనిక ప్రతిపత్తిని కలిగిఉండును.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము శాశ్వత ఉత్తరాధికారమును కలిగిఉండును.

(3) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములలో కలిగిన ఏదేని మార్పువల్ల పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క అస్తిత్వము, హక్కులు లేదా దాయిత్వముల విషయములో ఎట్టి ప్రభావము ఉండదు.

భారత భాగస్వామ్య చట్టము, 1932 వర్తించకుండుట. 1932లోని 9వ చట్టము.

4. ఇతర విధంగా నిబంధించబడిననే తప్ప, భారత భాగస్వామ్య చట్టము, 1932 యొక్క నిబంధనలు పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు వర్తించవు.

భాగస్వాములు.

5. పరిమిత దాయిత్వ భాగస్వామ్యములో ఎవరేని వ్యక్తి లేదా నిగమనికాయము భాగస్వామిగా ఉండవచ్చును.

అయితే, ఒక వ్యక్తి-

(ఎ) అధికారితా పరిధి కలిగిన సమర్థ న్యాయస్థానముచే అతను మతిస్థిమితము లేని వాడుగా కనుగొనబడి, మరియు ఆ నిర్ణయము అమలులో ఉన్న యెడల;

(బి) ఆతను అనున్ముక్త దివాలాదారుగా ఉన్న యెడల; లేదా

(సి) ఆతను దివాలాదారుగా న్యాయనిర్ణయము చేయవలసిందిగా దరఖాస్తు చేసి ఉండి, అది పెండింగులో ఉన్న యెడల,

అతడు పరిమిత దాయిత్వ భాగస్వామ్యములో భాగస్వామిగా ఉండుటకు అర్హుడు కాడు.

భాగస్వాముల కనిష్టసంఖ్య.

6.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కనీసము ఇద్దరు భాగస్వాములను కలిగి ఉండవలెను.

(2) పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాముల సంఖ్య ఎప్పుడైనను ఇద్దరి కంటే తక్కువైన యెడల మరియు అట్లు తగ్గించబడిన సంఖ్యతోనే పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఆరు నెలల కంటే ఎక్కువ కాలం పాటు వ్యాపారమును కొనసాగించిన యెడల, సదరు ఆరు నెలల కాలావధి తరువాత ఆ వ్యక్తి తన ఒక్కడితోనే ఆ వ్యాపారము నిర్వహించ బడుతున్నదని తెలిసియుండియు, మరియు దానిని నిర్వహించు వ్యక్తి, సదరు కాలావధిలో పరిమిత దాయిత్వ భాగస్వామ్య వ్యాపార నిర్వహణ ద్వారా నిర్వర్తించిన బాధ్యతలకు అతడే స్వయంగా బాధ్యత వహించవలసి ఉండును.

పదాభిదానము చేయబడిన భాగస్వాములు.

7.(1) ప్రతి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కనీసం ఇద్దరు పదాభిదానము చేయబడిన భాగస్వాములను కలిగి ఉండవలెను వారిలో కనీసము ఒక్కరు భారతదేశ నివాసి వ్యక్తి అయి ఉండవలెను:

అయితే, పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోని భాగస్వాములందరు నిగమిత నికాయములై లేదా అట్టి వాటిలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది భాగస్వాములు వ్యక్తులుగాను మరియు నిగమిత నికాయములైన యెడల, అట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు లేదా అట్టి నిగమనికాయముల యొక్క నామ నిర్దేశితులైన కనీసము ఇద్దరు వ్యక్తులు పదాభిదానము చేయబడిన భాగస్వాములుగా వ్యవహరించవలెను.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము "భారతదేశ నివాసి" అనగా ఆ అవ్యవహిత పూర్వపు సంవత్సరములో నూట ఎనభై రెండు రోజుల కాలముపాటు భారతదేశంలో నివసించి ఉన్న వ్యక్తి అని అర్థము.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు లోబడి-

(i) నిగమన దస్తావేజు-

(ఎ) పదాభిదానము చేయబడిన భాగస్వాములు ఎవరైనదీ నిర్దిష్టపరచిన యెడల, అట్టి వ్యక్తులు నిగమనము పిమ్మట పదాభిదానము చేయబడిన భాగస్వాములుగా ఉండవలెను; లేదా

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోని భాగస్వాములలో ప్రతి ఒక్కరు ఆయా సమయములందు పదాభిదానము చేయబడిన భాగస్వామిగా తెలియజేసిన యెడల, అట్టి ప్రతి భాగస్వామి పదాభిదానము చేయబడిన భాగస్వామిగా ఉండవలెను;

(ii) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క కరారు ద్వారా మరియు దానిని అనుసరించి ప్రతి భాగస్వామియు పదాభిదానము చేయబడిన భాగస్వామి అగును, మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యపు కరారుననుసరించి ఒక భాగస్వామి పదాభిదానము చేయబడిన భాగస్వామ్యము నుండి విరమించ వచ్చును.

(3) ఏ వ్యక్తిఅయినను పరిమిత దాయిత్వ భాగస్వామ్యములో తాను పదాభిదానము చేయబడిన భాగస్వామిగా పనిచేయదలచినట్లు తన పూర్వసమ్మతిని సదరు భాగస్వామ్యము నకు విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను తెలియజేసిననే తప్ప, అట్టి పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు అతను ఆవిధంగా పదాభిదానము చేయబడరాదు.

(4) ప్రతియొక పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పదాభిదానము చేయబడిన భాగస్వామిగా పనిచేయుటకు తన సమ్మతిని తెలియజేసిన ప్రతివ్యక్తి యొక్క వివరములను విహిత పరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి రీతిలో ఆతని నియామకము జరిగిన ముప్పది దినముల లోపల రిజిస్ట్రారుకు దాఖలు చేయవలెను.

(5) పదాభిదానము చేయబడిన భాగస్వామిగా నియమించబడుటకు అర్హుడైన వ్యక్తి విహితపరచబడునట్టి షరతులు మరియు ఆవశ్యకములను సంతృప్తికరంగా పాటించవలెను.

1956లోని 1వ చట్టము.

(6) పరిమిత దాయిత్వ భాగస్వామ్యపు ప్రతియొక్క పదాభిదానము చేయబడిన భాగస్వామి కేంద్ర ప్రభుత్వము నుండి పదాభిదానము చేయబడిన భాగస్వామి గుర్తింపు సంఖ్యను (డి.పి.ఐ.ఎన్) పొందవలెను మరియు కంపెనీల చట్టము, 1956 యొక్క 266ఏ నుండి 266జి (రెండింటిని కలుపుకొని) వరకు గల పరిచ్ఛేదముల యొక్క నిబంధనలు సదరు ప్రయోజనము నిమిత్తము సందర్భోచితముగా వర్తించవలెను.

పదాభిదానము చేయబడిన భాగస్వాముల యొక్క దాయిత్వములు.

8. ఈ చట్టములో స్పష్టముగా ఇతర విధముగా నిబంధించబడిననేతప్ప, పదాభిదానము చేయబడిన భాగస్వామి-

(ఎ) ఈ చట్టము యొక్క నిబంధనలను పాటించుటకు సంబంధించి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము చేయవలసిన అవసరముండునట్టి అన్ని పనులు, విషయములు మరియు ఇతరములు చేయుటకు బాధ్యులై ఉండవలెను. ఇందులో ఏదేని దస్తావేజు, రిటర్ను, వివరణ మరియు ఈచట్టపు నిబంధనలను పురస్కరించుకొని మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యములో నిర్ధిష్టపరచబడిన నివేదిక వంటి వాటిని దాఖలు చేయుట చేరిఉండును, మరియు

(బి) ఆ నిబంధనల విషయములో ఏవేని ఉల్లంఘనలు జరిగినందులకు పరిమిత దాయిత్వభాగస్వామిపై విధించబడు అన్ని పెనాల్టీలకు బాధ్యులై ఉండవలెను.

పదాభిదానము చేయబడిన భాగస్వాములలో మార్పులు.

9. పరిమిత దాయిత్వ భాగస్వామ్యములో, ఏదేని కారణము వలన ఖాళీ ఏర్పడిన ముప్పది రోజుల లోపల మరొక పదాభిదానము చేయబడిన భాగస్వామిని నియమించ వచ్చును. అట్లు క్రొత్తగా పదాభిదానము చేయబడిన భాగస్వామి విషయములో 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) మరియు ఉప-పరిచ్ఛేదము (5)ల యొక్క నిబంధనలు వర్తింపజేయవలెను:

అయితే, పదాభిదానము చేయబడిన భాగస్వామిని నియమించనపుడు లేదా ఎప్పుడైనను ఒకే ఒక్క పదాభిదానము చేయబడిన భాగస్వామి ఉన్న యెడల అతనిని పదాభిదానము చేయబడిన భాగస్వామిగా భావించవలెను.

7, 8 మరియు 9వ పరిచ్ఛేదములను ఉల్లంఘించినందుకు శిక్ష.

10.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము 7వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) నిబంధనలను ఉల్లంఘించిన యెడల, ఆ సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము మరియు దానియొక్క ప్రతి భాగస్వామియు పదివేల రూపాయలకు తక్కువ కాకుండాను అయితే ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించి ఉండగల జరిమానాతో శిక్షింపబడదగి ఉండవలెను.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) మరియు ఉప-పరిచ్ఛేదము (5), 8వ పరిచ్ఛేదము లేదా 9వ పరిచ్ఛేదముల నిబంధనలను ఉల్లంఘించిన యెడల, సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము మరియు దానియొక్క ప్రతి భాగస్వామియు పదివేల రూపాయలకు తక్కువ కాకుండాను అయితే ఒక లక్ష రూపాయల వరకు విస్తరించి ఉండగల జరిమానాతో శిక్షింపబడదగి ఉండవలెను.

## అధ్యాయము - 3

## పరిమిత దాయిత్వ భాగస్వామ్య నిగమనము మరియు దానికి ఆనుషంగికమైన విషయములు.

నిగమన దస్తావేజు.

11.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును నిగమిత మొనర్చుటకు,-

(ఎ) లాభార్జన కొరకు ఇద్దరు లేదా అంతకంటె ఎక్కువ మంది వ్యక్తులు కలిసి న్యాయ సమ్మతమైన వర్తకమును చేయదలచినపుడు నిగమన దస్తావేజునకు తమ పేర్లతో సంతకము చేయవలెను;

(బి) విహితపరచబడునట్టి రీతిలోను మరియు అట్టి ఫీజుతోను పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్టర్డు కార్యాలయం నందు రాష్ట్ర రిజిస్ట్రారుకు నిగమన దస్తావేజును దాఖలు చేయవలెను; మరియు

(సి) నిగమనము మరియు దాని పూర్వ మరియు ఆనుషంగిక విషయములకు సంబంధించి, ఈ చట్టము మరియు దానిక్రింద చేయబడిన నియమముల ఆవశ్యకతములన్నింటిని పాటించినట్లు, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రూపొందించుటలో నిమగ్న మైనట్టి అడ్వకేటు, లేదా కంపెనీ కార్యదర్శి లేదా చార్టర్డు అక్కౌంటెంటు లేదా కాస్టు అక్కౌంటెంటు మరియు నిగమన దస్తావేజులో సంతకము చేసిన ఎవరైనను ఒక వివరణను నిగమన దస్తావేజుతో పాటు దాఖలు చేయవలెను.

(2) నిగమన దస్తావేజు-

(ఎ) విహితపరచబడునట్టి ప్రరూపములో ఉండవలెను;

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పేరును వివరించవలెను;

(సి) పరిమితదాయిత్వ భాగస్వామ్యము ప్రతిపాదించిన వర్తకమును వివరించవలెను;

(డి) పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్టర్డు కార్యాలయము చిరునామాను వివరించవలెను;

(ఇ) పరిమితదాయిత్వ భాగస్వామ్యము నిగమనము జరిగినపుడు దాని భాగస్వాములుగా ఉండదలచిన ప్రతి యొక వ్యక్తి పేరు మరియు చిరునామాను వివరించవలెను;

(ఎఫ్) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిగమనము జరిగినపుడు దాని పదాభిదానము చేయబడిన భాగస్వాములుగా ఉండవలసిన వ్యక్తుల పేర్లు మరియు చిరునామాలు వివరించవలెను;

(జి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ప్రతిపాదించిన దానికి సంబంధించిన ఇతర సమాచారమును విహితపరచబడునట్టి రీతిలో కలిగి ఉండవలెను;

(3) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి) క్రింద ఒక వ్యక్తి ఇచ్చిన వివరణ,-

(ఎ) తప్పుడుది అని తెలిసినపుడు; లేదా

(బి) వాస్తవమైనదని విశ్వసించుటకు వీలుకానపుడు-

అట్టి వ్యక్తి రెండు సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను మరియు పదివేల రూపాయలకు తక్కువకాని అయితే ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను శిక్షింపబడదగి ఉండవలెను.

రిజిస్ట్రీకరణ ద్వారా నిగమనము..

12.(1) 11వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండములు (బి) మరియు (సి) ద్వారా విధించబడిన ఆవశ్యకతలు పాటించబడి, అయితే సదరు ఉప-పరిచ్ఛేదపు ఖండము (ఎ) ద్వారా విధించబడిన ఆవశ్యకత పాటించబడిననేతప్ప, రిజిస్ట్రారు నిగమన దస్తావేజును తన వద్ద నిలిపి ఉంచుకొని పదునాల్గుగు దినముల కాలావధి లోపల,-

(ఎ) నిగమన దస్తావేజును రిజిస్టరు చేయవలెను; మరియు

(బి) అందులో నిర్దిష్టపరచబడిన పేరుపైన సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును నిగమిత మొనర్చబడినట్లు ఒక ధ్రువపత్రాన్ని ఇవ్వవలెను.

(2) 11వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి) క్రింద అందజేయబడిన వివరణను సదరు ఉప-పరిచ్ఛేదపు ఖండము (ఎ) ద్వారా విధించబడిన ఆవశ్యత పాటించబడి రిజిస్ట్రారు తగినంత సాక్ష్యముగా అంగీకరించవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద జారీచేయబడిన ధ్రువ పత్రముపై రిజిస్ట్రారు సంతకము చేసి మరియు తన అధికారిక మొహరుతో దానిని అధిప్రమాణీకరించవలెను.

(4) అందులో నిర్దిష్టపరచబడిన పేరు ద్వారా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిగమిత మొనర్చబడినట్లు భావించుటకు ధ్రువపత్రము నిశ్చాయక సాక్ష్యముగా ఉండును.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యపు రిజిస్టర్డు కార్యాలయము మరియు దాని యొక్క మార్పు.

13.(1) ప్రతి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము జరిపే అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు, దాని చిరునామాకు వచ్చే నోటీసులు స్వీకరించడానికి మరియు అది నోటీసులు పంపడానికి ఒక రిజిస్టర్డు కార్యాలయమును కలిగి ఉండవలెను.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు లేదా దాని భాగస్వామికి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామికి దస్తావేజును అందజేయుటకు, దానిని తపాలా ధ్రువపత్రం ద్వారా లేదా రిజిస్టర్డు తపాలా ద్వారా లేదా విహితపరచబడునట్టి ఏదేని ఇతర రీతిలో రిజిస్టర్డు కార్యాలయములో మరియు విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి రీతిలో సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము నిర్ధిష్టముగా ప్రఖ్యానము చేయునట్టి ఏదేని ఇతర చిరునామాకు పంపవలెను.

(3) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము తన రిజిస్టర్డు కార్యాలయాన్ని మార్చుకొనవచ్చును. మరియు అట్టి ప్రరూపములోను మరియు రీతిలోను, విహితపరచబడునట్టి షరతులకు అధ్యదీనమై అట్టి మార్పుకు సంబంధించిన నోటీసును రిజిస్ట్రారు దాఖలు చేయవలెను. ఏదేని అట్టి మార్పునకు సంబంధించి ఆ నోటీసు ఆవిధంగా దాఖలు చేసినప్పటి నుండి అమలు ప్రభావము కలిగి ఉండును.

(4) ఈ పరిచ్ఛేదపు ఏవేని నిబంధనలను పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఉల్లంఘించిన యెడల, సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము మరియు దాని యొక్క ప్రతి భాగస్వామి రెండు వేల రూపాయలకు తక్కువకాని అయితే ఇరవై ఐదువేల రూపాయల వరకు విస్తరించ గల జరిమానాతో శిక్షింపబడదగి ఉండవలెను.

రిజిస్ట్రీకరణ ప్రభావము.

14. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రిజిస్ట్రీకరణ జరిగిన మీదట అది తన పేరుతో,-

(ఎ) దావావేయ వచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును;

(బి) చర లేదా స్థిర ఆస్తులు, లేదా సాకార లేదా నిరాకార ఆస్తులు ఆర్జించవచ్చును, సొంతంగా కలిగి ఉండవచ్చును, అధీనంలో ఉంచుకొనవచ్చును మరియు అభివృద్ధి చేయవచ్చును లేదా పరిష్కరించవచ్చును;

(సి) సామాన్య మొహరు కలిగి ఉండవలెనని తాను నిశ్చయించుకొనిన యెడల అట్టి దానిని కలిగి ఉండవచ్చును; మరియు

(డి) నిగమిత నికాయములుగా న్యాయ సమ్మతమైనట్టి మరియు సహింపబడునట్టి ఇతర చర్యలను మరియు విషయములను చేయవచ్చును మరియు వాటిని సహింపబడ వచ్చును.

పేరు.

15.(1) ప్రతి పరిమితదాయిత్వభాగస్వామ్యము "పరిమిత దాయిత్వ భాగస్వామ్యము" పదములతో గాని లేదా అక్రోనిమ్ "ఎల్.ఎల్.పి" తోగాని తన పేరును కలిగి ఉండవలెను.

(2) కేంద్ర ప్రభుత్వము యొక్క అభిప్రాయములో, -

(ఎ) అవాంఛనీయమైనదనీ; లేదా

(బి) ఏదేని ఇతర భాగస్వామ్య ఫర్మ్ లేదా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా నిగమ నికాయము లేదా రిజిస్ట్రీకృత వ్యాపార చిహ్నము లేదా వ్యాపార చిహ్నముల చట్టము, 1999 క్రింద ఎవరేని ఇతర వ్యక్తి యొక్క ఒకే విషయ వస్తువుకు సంబంధించిన దరఖాస్తును రిజిస్ట్రీకరణ కొరకు ఉన్న వ్యాపార చిహ్నముతో ఒకే మాదిరిగా ఉన్న లేదా తత్సమానంగా పోలి ఉండినట్లున్న-

1999లోని 47వ చట్టము.

ఎట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఒకే పేరుపై రిజిస్టరు చేయబడరాదు.

పేరును ప్రత్యేకించుట.

16.(1) ఒక వ్యక్తి, విహితపరచబడునట్టి ప్రరూపము మరియు రీతిలో మరియు అట్టి ఫీజుతోను దరఖాస్తులో వివరించిన పేరును ప్రత్యేకింపు కొరకు రిజిస్ట్రారుకు దరఖాస్తు చేసుకొనవచ్చును,-

(ఎ) ప్రతిపాదిత పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పేరు; లేదా

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము తన పేరును మార్చుకొనదలచిన ప్రతిపాదిత పేరు.

(2) రిజిస్ట్రారు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు స్వీకరించిన మీదట మరియు విహితపరచబడునట్టి ఫీజు చెల్లించబడిన మీదటను ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వము విహితపరచబడిన నియమములకు అధ్యధీనమై, 15వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దేశించిన ఏదేని ఆధారముపై పేరు తిరస్కరించబడదగినది కాదని, సంతృప్తి చెందిన మీదట, రిజిస్ట్రారుచే అందజేసిన సమాచారపు తేదీ నుండి మూడు నెలల కాలావధి పాటు సదరు పేరును ప్రత్యేకించవచ్చును.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పేరు మార్పు.

17.(1) 15వ మరియు 16వ పరిచ్ఛేదములలో ఏమి ఉన్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము (అజాగ్రత్తగా లేదా ఇతర విధముగా గాని మరియు మొదట పేర్కొనినట్లుగా లేదా పేరు మార్పుతోగాని) పేరు క్రింద రిజిస్టరు చేయబడినట్లు ఈ క్రింది విధముగా సంతృప్తి చెందినపుడు,-

(ఎ) 15వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దేశించిన పేరున; లేదా

(బి) ఏదేని ఇతర పరిమిత దాయిత్వ భాగస్వామ్యముతో ఒకే మాదిరిగా ఉన్నట్లు లేదా దాదాపు తత్సమానమైన పేరును పోలిఉండినట్లు లేదా నిగమనికాయము లేదా పొరపాటుపడటానికి ఆస్కారమున్న ఇతర పేరున,

రిజిస్టరు చేయబడినట్లు తృప్తి చెందిన యెడల, తన పేరును మార్చుకొనవలసిందని సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యమును కేంద్ర ప్రభుత్వము ఆదేశించవచ్చును. అట్టి ఆదేశము అందిన మీదట మూడు నెలల కాలావధి లోపల లేదా కేంద్ర ప్రభుత్వము అనుమతించునట్టి పొడిగింపు కాలావధి లోపల సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము అట్టి ఆదేశమును పాటించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఇవ్వబడిన ఆదేశమును, ఏదేని పరిమితదాయిత్వ భాగస్వామ్యము పాటించుటలో వైఫల్యము చెందిన యెడల పదివేల రూపాయలకు తక్కువ కాని అయితే ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించదగు జరిమానాతోను మరియు అట్టి పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క పదాభిదానము చేయబడిన భాగస్వామి పదివేల రూపాయలకు తక్కువకాని అయితే ఒక లక్ష రూపాయల వరకు విస్తరించదగు జరిమానాతోను శిక్షింపబడదగి ఉండవలెను.

కొన్ని సందర్భములలో పేరుమార్పుకై ఆదేశము కొరకు దరఖాస్తు.

18.(1) దరిమిలా నిగమిత మొనర్చబడిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పేరు మాదిరి పేరును కలిగి ఉన్న ఏదేని ప్రతిపత్తిని, తన పేరును మార్పు చేసుకొనుటకు 17వ పరిచ్ఛేదములో నిర్దేశించిన ఆధారముపై ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును ఆదేశించవలెనని విహితపరచబడునట్టి రీతిలో రిజిస్ట్రారుకు దరఖాస్తు చేయవచ్చును.

(2) ఆ పేరు క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్ట్రీకరణ తేదీ నుండి ఇరువది నాలుగు నెలల లోపల రిజిస్ట్రారు దరఖాస్తును స్వీకరించిననే తప్ప, 17వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో నిర్దేశించిన ఆధారముపై సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు ఆదేశమునిచ్చుటకుగాను రిజిస్ట్రారు ఉప-పరిచ్ఛేదము (1) క్రింది ఎట్టి దరఖాస్తును పర్యాలోచించరాదు.

రిజిస్టరు చేయబడిన పేరు మార్పు.

19. రిజిస్ట్రారు వద్ద తన పేరును రిజిస్టరు చేయించుకొన్న ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము, విహితపరచబడునట్టి ప్రరూపములోను, రీతిలోను మరియు అట్టి ఫీజు చెల్లింపుతో రిజిస్ట్రారుకు నోటీసు దాఖలు చేయుట ద్వారా తన పేరును మార్పు చేసుకొనవచ్చును.

"పరిమిత దాయిత్వ భాగస్వామ్యము" లేదా "ఎల్ ఎల్ పి" అను పదములను అనుచిత ముగా ఉపయోగించి నందుకు పెనాల్టీ.

20. "పరిమిత దాయిత్వ భాగస్వామ్యము" లేదా "ఎల్ ఎల్ పి" లేదా దాని చివరి పదము లేదా పదముల కుదింపు లేదా అనుకరణతో ఏదేని పేరు లేదా నామముతో అది తగురీతిగా నిగమితమొనర్చబడిననే తప్ప, వ్యాపారము చేయు ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు ఏబది వేల రూపాయలకు తక్కువకాని అయితే ఐదులక్షల రూపాయల వరకు విస్తరించి ఉండగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

పేరు మరియు పరిమిత దాయిత్వము యొక్క ప్రచురణ.

21.(1) ప్రతి పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క ధరల జాబితాలు, అధికారిక ఉత్తరప్రత్యుత్తరాలు మరియు ప్రచురణలపై ఈ క్రింది వివరాలు తప్పనిసరిగా కలిగి ఉండేటట్లు జాగ్రత్త వహించవలెను, అవేవనగా:-

(ఎ) పేరు, దాని రిజిస్ట్రీకృత కార్యాలయ చిరునామా మరియు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్ట్రీకరణ సంఖ్య; మరియు

(బి) పరిమిత దాయిత్వముతో రిజిస్టరు అయినట్లు వివరణ.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించు ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రెండు వేల రూపాయలకు తక్కువ కాని అయితే ఇరువది ఐదు వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షింపబడదగి ఉండవలెను.

## అధ్యాయము - 4
## భాగస్వాములు మరియు వారి యొక్క సంబంధులు.

భాగస్వాములుగా ఉండుటకు పాత్రత.

22. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిగమిత మొనర్చబడిన మీదట నిగమన దస్తావేజులో తమ పేర్ల వద్ద సంతకము చేసిన వ్యక్తులు దాని యొక్క భాగస్వాములుగా ఉందురు మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క కరారు ద్వారా మరియు దాని ననుసరించి ఎవరేని ఇతర వ్యక్తి దాని యొక్క భాగస్వామిగా ఉండవచ్చును.

భాగస్వాముల యొక్క బంధుత్వము.

23.(1) ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాముల పరస్పర హక్కులు మరియు కర్తవ్యములు మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు దాని భాగస్వాముల పరస్పర హక్కులు మరియు కర్తవ్యములు సదరు భాగస్వాముల మధ్య లేదా సదరు భాగస్వామ్యము మరియు దాని యొక్క భాగస్వాముల మధ్య ఉండే పరిమితదాయిత్వ భాగస్వామ్య కరారు ద్వారా క్రమబద్ధం చేయడం జరుగుతుంది.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కరారు మరియు అందులో చేయబడిన మార్పులు ఏవేని ఉన్న యెడల విహితపరచబడునట్టి ప్రరూపములోను, రీతిలోను మరియు అట్టి ఫీజుతోను రిజిస్ట్రారు వద్ద దాఖలు చేయవలెను.

(3) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిగమితమొనర్చుడానికి ముందు నిగమన దస్తావేజులో తమ పేర్ల వద్ద సంతకములు చేసిన వ్యక్తుల మధ్య వ్రాతపూర్వకముగా కుదుర్చుకొన్న కరారు సదరు భాగస్వామ్యముపై బాధ్యతలను విధించవచ్చును. అయితే పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిగమితమొనర్చబడిన తరువాత దాని భాగస్వాము లందరు అట్టి కరారును అనంతర సమర్ధన చేయబడవలెను.

(4) ఏదేని విషయానికి సంబంధించి కరారు లేని యెడల భాగస్వాముల పరస్పర హక్కులు మరియు కర్తవ్యములు, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు భాగస్వాముల పరస్పర హక్కులు మరియు కర్తవ్యములను మొదటి అనుసూచిలో పొందుపరచిన విషయానికి సంబంధించిన నిబంధనల ద్వారా నిర్ధారించవలెను.

భాగస్వామ్య హితము యొక్క విరమణ.

24.(1) ఒక వ్యక్తి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామిగా ఉండుటను ఇతర భాగస్వాములతోగల కరారునను సరించిగాని లేదా భాగస్వామిగా విరమణకు సంబంధించి ఇతర భాగస్వాములతో కరారు ఏదియు లేనియెడల, భాగస్వామిగా రాజీనామా చేయుటకు గల తన ఉద్దేశాన్ని ఇతర భాగస్వాములకు ముప్పది రోజులకు తక్కువగాని నోటీసు ఇచ్చుట ద్వారా విరమించుకొనవచ్చును.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామి ఈ క్రింది సందర్భములలో,-

(ఎ) అతని మరణము లేదా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము విఘటన జరిగిన మీదట; లేదా

(బి) సమర్ధ న్యాయస్థానముచే ఆయనకు మతిస్థిమితము లేనట్లు ప్రఖ్యానించిన యెడల; లేదా

(సి) అతనిని దివాలాదారుగా న్యాయనిర్ణయము చేయవలెనని లేదా దివాలాదారుగా ప్రఖ్యానము చేయవలసిందని ఆయన దరఖాస్తు చేసిన యెడల-

తాను భాగస్వామిగా ఉండుటను కోల్పోవును.

(3) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామిగా ఉండుటను విరమించిన వ్యక్తి (ఇందు ఇటు పిమ్మట "పూర్వ భాగస్వామి"గా నిర్దేశించు) పూర్వభాగస్వామి (పరిమిత దాయిత్వ భాగస్వామ్యముతో వ్యవహరించు ఎవరేని వ్యక్తికి సంబంధించి)-

(ఎ) పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామిగా ఉండుట విరమించిన మీదట ఆ వ్యక్తి పూర్వ భాగస్వామిగా నోటీసు పొందిననే తప్ప; లేదా

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామిగా ఉండుట నుండి విరమించిన మీదట పూర్వ భాగస్వామి రిజిస్ట్రారుకు నోటీసు అందచేసిననే తప్ప

అతనిని ఇంకనూ పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామిగానే పరిగణించ వలెను.

(4) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నుండి ఒక భాగస్వామి విరమించుట అంటే సదరు భాగస్వామ్యముతో గల లేదా ఇతర భాగస్వాములతో తనకు గల లేదా భాగస్వామిగా ఉన్న సమయములో ఎవరేని ఇతర వ్యక్తికి చేసిన ఖర్చులకైన ఏదేని తన బాధ్యత నుండి తనకుతానే విముక్తుని చేయదు.

(5) పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామి తాను అట్లు ఉండుట నుండి విరమించినపుడు పరిమిత దాయిత్వ భాగస్వామ్య కరారులో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, పూర్వభాగస్వామి లేదా పూర్వ భాగస్వామి మరణము లేదా దివాలా పర్యవసానంగా తన వాటాకు హక్కు కలిగిన వ్యక్తి సదరు భాగస్వామ్యము నుండి ఈ క్రింది వాటిని స్వీకరించుటకు హక్కు కలిగి ఉండును-

(ఎ) పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు పూర్వ భాగస్వామి వాస్తవంగా ఇచ్చిన మూలధన అంశదాయమునకు సమానమైన మొత్తము; మరియు

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు ఒనగూడిన లాభాలలో ఆతనికి గల హక్కు వాటా,

భాగస్వామిగా ఉండుట విరమించిన తేదీ నాటికి పూర్వ భాగస్వామి సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు సంభవించిన నష్టాలను తగ్గించిన తరువాత నిర్ధారణ చేసిన దానిని పొందుటకు హక్కు కలిగి ఉండును.

(6) పూర్వభాగస్వామి లేదా పూర్వ భాగస్వామి మరణం లేదా దివాలా తీసిన పర్యవసానంగా తన వాటాకు హక్కు కలిగిన వ్యక్తి, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క నిర్వహణ వ్యవహారాలలో జోక్యం చేసుకోడానికి హక్కు కలిగి ఉండరు.

భాగస్వాములలోని మార్పుల రిజిస్ట్రీకరణ.

25.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ప్రతి భాగస్వామి తన పేరు లేదా చిరునామాలో కలిగిన ఏదేని మార్పును, అట్టి మార్పు సంభవించిన తేదీ నుండి పదిహేను రోజుల కాలావధి లోపల భాగస్వామ్యమునకు తెలియజేయవలెను.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము,-

(ఎ) ఒక వ్యక్తి భాగస్వామిగా చేరినపుడు లేదా భాగస్వామిగా ఉండుట విరమించినపుడు ఆ చేరిన లేదా విరమించిన తేదీ నుండి ముప్పది రోజుల లోపల రిజిస్ట్రారుకు నోటీసు దాఖలు చేయవలెను; మరియు

(బి) ఒక భాగస్వామి తన పేరు లేదా చిరునామాలో సంభవించిన ఏదేని మార్పును, అట్టి మార్పు తేదీ నుండి ముప్పది రోజులలోపల రిజిస్ట్రారుకు నోటీసు దాఖలు చేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద రిజిస్ట్రారుకు దాఖలు చేసిన నోటీసు-

(ఎ) విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి ఫీజు జతచేయబడి ఉండవలెను;

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పదాభిదానము చేయబడిన భాగస్వామిచే సంతకము చేయబడిన మరియు విహితపరచబడునట్టి రీతిలో అధిప్రమాణీ కరించబడవలెను; మరియు

(సి) అది భాగస్వామిగా చేరునట్టి వ్యక్తికి సంబంధించినది అయిన యెడల, అట్టి భాగస్వామిగా చేరుట తనకు సమ్మతమేననియు ఒక వివరణ కలిగియుండి దానిపై తాను సంతకము చేయ వలెను మరియు విహితపరచబడునట్టి రీతిలో అధిప్రమాణీకరించబడవలెను.

(4) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలను ఉల్లంఘించిన యెడల సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము మరియు దాని యొక్క ప్రతి పదాభిదానము చేయబడిన భాగస్వామియు రెండు వేల రూపాయలకు తక్కువకాని అయితే, ఇరువది ఐదు వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షింపబడదగి ఉండవలెను.

(5) ఎవరేని భాగస్వామి ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించిన యెడల, అట్టి భాగస్వామి రెండు వేల రూపాయలకు తక్కువకాని అయితే ఇరువది ఐదు వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

(6) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రిజిస్ట్రారుకు నోటీసు దాఖలు చేయలేదని తాను విశ్వసించుటకు కారణమున్న యెడల, సదరు భాగస్వామ్యము యొక్క భాగస్వామిగా ఉండుట నుండి విరమించిన ఎవరేని వ్యక్తి ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నిర్దేశించబడిన నోటీసును స్వయంగా రిజిస్ట్రారుకు దాఖలు చేయవలెను. ఒకవేళ భాగస్వామి అట్టి నోటీసును దాఖలు చేసిన యెడల, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కూడా అట్టి నోటీసును దాఖలు చేసి ఉంటే తప్ప, ఆ మేరకు సదరు భాగస్వామ్యము నుండి రిజిస్ట్రారు ధృఢీకరణ పొందవలెను:

అయితే, పదిహేను రోజుల లోపల పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఎటువంటి ధృఢీకరణ అందజేయని యెడల, రిజిస్ట్రారు ఈ పరిచ్ఛేదము క్రింద భాగస్వామిగా ఉండుటను విరమించు భాగస్వామి దాఖలు చేసిన నోటీసును రిజస్టరు చేయవలెను.

## అధ్యాయము - 5
## పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు దాని భాగస్వాముల దాయిత్వపు విస్తరణ మరియు కాలపరిమితి.

భాగస్వామి ఏజెంటుగా ఉండుట.

26. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ప్రతి భాగస్వామి సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్య వ్యాపారపు ప్రయోజనము నిమిత్తం ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు ఏజెంటుగా ఉండును అయితే ఇతర భాగస్వాములకు మాత్రము కాదు.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క దాయిత్వపు విస్తరణ.

27.(1) ఒక వ్యక్తితో ఒక భాగస్వామి ఏదైన వ్యవహారము జరిపినపుడు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఈ క్రింది సందర్భములలో బద్ధుడై ఉండదు-

(ఎ) ఆ భాగస్వామి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కొరకు ఒక ప్రత్యేకమైన పనిని చేయుటకు ఎటువంటి ప్రాధికారం లేనపుడు; మరియు

(బి) అతనికి ఎట్టి ప్రాధికారములేనట్లు తెలిసిన యెడల లేదా ఆతను పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామి అని తెలియనపుడు లేదా విశ్వసించనపుడు.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా దాని ప్రాధికారితతో జరిగిన వ్యాపార లావాదేవీల విషయంలో భాగస్వామ్యము యొక్క భాగస్వామి తన తరఫున చేసిన తప్పుడు చర్య లేదా కార్యలోపము ఫలితంగా ఎవరేని వ్యక్తికి బాధ్యుడైన యెడల భాగస్వామ్యము అందుకు బాధ్యత వహించవలెను.

(3) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కాంట్రాక్టు లేదా ఇతర విధముగా ఏర్పడినపుడు దాని బాద్యత సదరు భాగస్వామ్యము యొక్క పూర్తి బాధ్యత అవుతుంది.

(4) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క దాయిత్వములన్నింటిని సదరు భాగస్వామ్య ఆస్తి నుండి మాత్రమే భరించవలసి ఉంటుంది.

భాగస్వామి యొక్క దాయిత్వ విస్తరణ.

28.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామి అయినంత మాత్రముననే, 27వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3)లో నిర్దేశించబడిన బాధ్యతకు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా స్వయంగా ఆతను బాధ్యత వహించనవసరం లేదు.

(2) 27వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3)లోని మరియు ఈ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని నిబంధనలు భాగస్వామి తన తప్పుడు చర్యకు లేదా కార్య లోపము జరిగినందుకు సొంత దాయిత్వముపై ఎటువంటి ప్రభావమును కలిగి ఉండవు. అయితే, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ఎవరేని ఇతర భాగస్వామి యొక్క తప్పుడు చర్యకు లేదా కార్యలోపము జరిగినందుకు సదరు భాగస్వామి స్వయంగా దాయిత్వము వహించనవసరం లేదు.

అధీనంలో కలిగిఉండుట.

29.(1) ఎవరేని వ్యక్తి మాటలను ఉచ్చరించుట ద్వారా లేదా వ్రాతమూలకముగా లేదా ప్రవర్తనతో తాను భాగస్వామిగా ప్రాతినిధ్యం వహించుట ద్వారా స్వయంగా ప్రాతినిధ్యం వహించిన లేదా అట్టి పరపతి నిచ్చిన పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామిగా ప్రాతినిధ్యం వహించుటకు తెలిసి యుండియు స్వయంగా అనుమతించిన యెడల, ప్రాతినిధ్యమును సమకూర్చే వ్యక్తికి దాని ప్రతిఫలము చేకూరినదా లేదా అనే సంగతి తెలిసిననూ లేక తెలియకున్నను, పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు విశ్వాసముపై ఏదేని అట్టి ప్రాతినిధ్య పరపతి నిచ్చిన ఎవరేని వ్యక్తికి బాధ్యుడై ఉండవలెను:

అయితే, అట్టి ప్రాతినిధ్యము ఫలితంగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము స్వీకరించిన ఏదేని పరపతి ద్వారా, ఆ విధంగా స్వయంగా ప్రాతినిధ్యం వహించుట లేదా భాగస్వామిగా ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి దాయిత్వమునకు భంగము వాటిల్లకుండా, సదరు పరిమిత భాగస్వామ్యము అది స్వీకరించిన పరపతి లేదా దాని ద్వారా పొందిన ఏదేని ఆర్థిక ప్రయోజనం మేరకు బాధ్యత వహించవలెను.

(2) భాగస్వామి మరణించిన తరువాత, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము అదే పేరుతో వ్యాపారమును కొనసాగించిన యెడల, ఆ పేరు లేదా అందులో భాగంగా మరణించిన భాగస్వామి యొక్క పేరును నిరంతరంగా ఉపయోగించిన యెడల అతని శాసనిక ప్రతినిధి లేదా అతని ఎస్టేటు, అతని మరణం తరువాత సదరు భాగస్వామ్యము చేసిన ఏదేని పనికి బాధ్యత వహించదు.

**మోసము విషయంలో అపరిమిత దాయిత్వము.**

30.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఎవరేని దాని భాగస్వాములు సదరు భాగస్వామ్య రుణదాతలను లేదా ఎవరేని ఇతర వ్యక్తులను మోసగించే ఉద్దేశముతో లేదా ఏదేని మోసపూరిత ప్రయోజనము కొరకు నిర్వహించిన పని విషయంలో సదరు భాగస్వామ్యము మరియు రుణదాతలను మోసగించే ఉద్దేశ్యముతో వ్యవహరించిన భాగస్వామ్యము యొక్క అన్నీ లేదా ఏవేని కొన్ని రుణములు లేదా ఇతర దాయిత్వములకు అపరిమిత దాయిత్వము వహించవలెను:

అయితే, ఎవరేని భాగస్వామి అట్టి చర్యను నిర్వహించిన సందర్భములో, అది పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు లేదా దాని ప్రాధికారికి తెలియకుండా జరిగినదని సదరు భాగస్వామ్యము నిరూపించిననే తప్ప, భాగస్వామి యొక్క అంతమేరకు అది బాధ్యత వహించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనినట్టి ఉద్దేశము లేదా అట్టి ప్రయోజనము కొరకు ఏదేని వ్యాపారము నిర్వహించబడినపుడు, పైన తెలిపిన రీతిలో వ్యాపారమును నిర్వహించుటలో ఒక పక్షకారుగా తెలిసియుండియు వ్యవహరించిన ప్రతి వ్యక్తి రెండు సంవత్సరముల వరకు విస్తరించదగు కాలావధికి కారావాసముతోను మరియు ఏబది వేల రూపాయలకు తక్కువ కాని అయితే ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించదగు జరిమానాతో శిక్షించబడ దగి ఉండవలెను.

(3) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఎవరేని భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా ఉద్యోగి సదరు భాగస్వామ్యము యొక్క వ్యవహారములను మోసపూరితమైన రీతిలో నిర్వహించిన యెడల, ప్రస్తుతము అమలు నందున్న ఏదేని శాసనము క్రింద ఉత్పన్నముకాగల ఏవేని క్రిమినలు చర్యలకు భంగము

కలుగకుండా, అట్టి భాగస్వామ్యము మరియు ఎవరేని అట్టి భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా ఉద్యోగి అట్టి నిర్వహణ కారణంగా సంభవించిన నష్టము లేదా చెరుపు వల్ల వ్యధితుడైన ఎవరేని వ్యక్తికి నష్టపరిహారం చెల్లించుటకు బాధ్యుడై ఉండును:

అయితే, సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు తెలియకుండా, ఎవరేని అట్టి భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా ఉద్యోగి మోసపూరితముగా వ్యవహరించిన యెడల, అట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఎట్టి బాధ్యత వహించనవసరము లేదు.

నిర్ణాయక కార్యము..

31.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ఎవరేని భాగస్వామి లేదా ఉద్యోగిపై విధించదగు ఏదేని శాస్తిని తాను ఈ క్రింది విధంగా సంతృప్తి చెందిన యెడల -

(ఎ) అట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క దర్యాప్తు సమయములో ఉపయోగకరమైన సమాచారమును అట్టి భాగస్వామి లేదా ఉద్యోగి సమకూర్చిన యెడల; లేదా

(బి) ఎవరేని భాగస్వామి లేదా ఉద్యోగి (దర్యాప్తు జరుగు సమయమున లేదా దర్యాప్తు జరుగని సమయములోగాని) ఇచ్చిన ఏదేని సమాచారము వల్ల సదరు భాగస్వామ్యము లేదా ఎవరేని భాగస్వామి లేదా ఉద్యోగి ఈ చట్టము లేదా ఏదేని ఇతర చట్టము క్రింద దోషస్థాపనకు దారితీసిన యెడల-

న్యాయస్థానము లేదా ట్రిబ్యునలు, తగ్గించవచ్చును లేదా వదులుకొనవచ్చును.

(2) ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ఎవరేని భాగస్వామిని లేదా ఉద్యోగిని, సదరు భాగస్వామ్యము లేదా ఉపాధి యొక్క షరతులు మరియు నిబంధనలకు విరుద్ధముగా కేవలం సమాచారమును సమకూర్చినందుకు లేదా ఉప-పరిచ్ఛేదము (1)ని పురస్కరించుకొని సమాచారమును సమకూర్చుటకై దారితీసినందుకు, అతనిపై తొలగింపు, పదవి తగ్గింపు, తాత్కాలికంగా తొలగించుట, భయపెట్టుట, బాధించుట లేక ఏదేని ఇతర విధముగా విచక్షణ చూపుట వంటి వాటిని చేయరాదు.

## అధ్యాయము - 6
## అంశదాయములు.

అంశదాయము యొక్క ప్రరూపము.

32.(1) భాగస్వామి యొక్క అంశదాయములలో సాకార, చర లేదా స్థిర లేదా నిరాకార ఆస్తులు లేదా పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు ప్రయోజనం చేకూర్చే ఇతరములు ఉంచవచ్చును మరియు ఇందులో డబ్బు, ప్రామిసరీ నోట్లు, నగదు లేదా ఆస్తి అంశదాయములకు సంబంధించిన ఇతర కరారులు మరియు నిర్వహించిన లేదా నిర్వహించబడు సేవలకు సంబంధించిన కాంట్రాక్టులు చేరి ఉండవచ్చును.

(2) ప్రతి భాగస్వామి యొక్క అంశదాయము యొక్క ద్రవ్య సంబంధ విలువను విహితపరచబడునట్టి రీతిలో పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క ఖాతాలలో లెక్క వ్రాసి వెల్లడించవలెను.

అంశదాయిత్వముల బాధ్యత.

33.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు భాగస్వామి ఇచ్చే అంశదాయము డబ్బు లేదా ఇతర ఆస్తి లేదా ఇతర ప్రయోజనం లేదా ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము కొరకు సేవలు నిర్వహించడం వంటి బాధ్యతలు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క కరారుననుసరించి ఉండును.

(2) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ఋణదాత సమకూర్చే పరపతి లేదా ఆ కరారులో వివరించిన బాధ్యతపై నమ్మకముతో ఇతర విధంగా చేసిన పనులకు భాగస్వాముల మధ్య ఎటువంటి రాజీపడుటకు నోటీసు లేకుండా అట్టి భాగస్వామిపై అసలు బాధ్యతను అమలు చేయవచ్చును.

## అధ్యాయము - 7
## ఆర్థిక వివరముల వెల్లడి.

ఖాతా పుస్తకములు, ఇతర రికార్డులు మరియు ఆడిటు మొదలైన వాటి నిర్వహణ.

34.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము, విహితపరచబడునట్టి సముచితమైన ఖాతా పుస్తకములను నిర్వహించవలెను. ఇందు లెక్కల విధానంలో రెండు పద్దుల నమోదు ఖాతా పద్ధతిననుసరించి ఇపుడున్న నగదు ఆధారంగా లేదా ప్రాప్తించే నగదు ఆధారంగా ప్రతి సంవత్సరపు దాని వ్యవహారములకు సంబంధించిన వివరాలు కలిగి ఉండును. విహితపరచ బడునట్టి కాలావధికి దాని యొక్క రిజిస్టర్డు కార్యాలయము వద్ద అట్టి సరియైన ఖాతా పుస్తకములను నిర్వహించవలెను.

(2) ప్రతి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము, ప్రతి ఆర్థిక సంవత్సరాంతము నుండి ఆరు నెలల కాలావధి లోపల, విహితపరచబడునట్టి ప్రరూపములో సదరు ఆర్థిక సంవత్సరపు చివరి రోజున ఆ సంవత్సరపు లెక్కల మరియు ఆర్థిక పరపతి వివరణను తయారుచేయవలెను. పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క పదాభిదానము చేయబడిన భాగస్వాములు దానిపై సంతకము చేయవలసి ఉండును.

(3) ఉప-పరిచ్ఛేదము (2)ను పురస్కరించుకొని తయారు చేసిన లెక్కల మరియు ఆర్థిక పరపతి వివరణను విహితపరచిన కాలావధి లోపల రిజిస్ట్రారుకు విహితపరచబడునట్టి ప్రరూపము మరియు అట్టి రీతిలోను మరియు అట్టి ఫీజును జతపరచి దాఖలు చేయవలెను.

(4) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ఖాతాలను విహితపరచబడునట్టి నియమములననుసరించి ఆడిటు చేయవలసి ఉండును:

అయితే, కేంద్ర ప్రభుత్వము పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల ఏదేని వర్గము లేదా వర్గములను ఈ ఉప-పరిచ్ఛేదపు ఆవశ్యకతల నుండి అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా మినహాయించవచ్చును.

(5) ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించుటలో వైఫల్యము చెందిన ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఇరువది ఐదు వేల రూపాయలకు తక్కువకాని అయితే ఐదు లక్షల రూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను మరియు సదరు భాగస్వామ్యము యొక్క ప్రతి పదాభిదానము చేయబడిన భాగస్వామియు పదివేల రూపాయలకు తక్కువ కాని అయితే ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

వార్షిక రిటర్ను.

35.(1) ప్రతి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము దానియొక్క ఆర్థిక సంవత్సరము ముగిసిన అరువది దినముల లోపల విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను మరియు అట్టి ఫీజును జతపరచి తగురీతిగా అధిప్రమాణీకరించిన వార్షిక రిటర్నును రిజిస్ట్రారుకు దాఖలు చేయవలెను.

(2) ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించుటలో వైఫల్యము చెందిన ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము, ఇరువది ఐదు వేల రూపాయలకు తక్కువకాని అయితే ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

(3) ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పరిమితదాయిత్వ భాగస్వామ్యము ఉల్లంఘించినట్లయితే అట్టి పరిమితిదాయిత్వ భాగస్వామ్యము యొక్క ఎవరేని పదాభిదానము చేయబడిన భాగస్వామి పదివేల రూపాయలకు తక్కువకాని అయితే ఒక లక్ష రూపాయల వరకు విస్తరించదగు జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

రిజిస్ట్రారు వద్ద ఉన్న దస్తావేజుల తనిఖీ.

36. ప్రతి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రిజిస్ట్రారు వద్ద దాఖలు చేసిన నిగమనదస్తావేజు, భాగస్వామ్యముల పేర్లు, వాటిలో ఏవైన మార్పులు వచ్చినట్లయితే వాటిని, లెక్కల మరియు ఆర్థిక పరపతి వివరణ మరియు వార్షిక రిటర్నును, విహితపరచబడినట్టి రీతిలోను మరియు అట్టి ఫీజు చెల్లించిన మీదట ఎవరేని వ్యక్తికి తనిఖీ కొరకు అందుబాటులో ఉంచవలెను.

తప్పుడు వివరణ ఇచ్చినందులకు శాస్తి.

37. ఈ చట్టపు ఏదేని నిబంధనల ప్రయోజనముల నిమిత్తము ఎవరేని వ్యక్తి, ఏదేని రిటర్ను వివరణ లేదా ఏదేని ఇతర దస్తావేజులో-

(ఎ) ఏదేని ముఖ్య విషయములో అది తప్పుడుదని తెలిసియుండియు; లేదా

(బి) ఏదేని ముఖ్యాంశమును అవసరమైన విషయము అని తెలిసి ఉండియు వదిలివేయబడినదని వివరణ ఇచ్చినచో

ఈ చట్టములో ఇతర విధముగా స్పష్టముగానిబంధించబడిననే తప్ప, అతడు రెండు సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను మరియు ఒక లక్ష రూపాయలకు తక్కువకాని అయితే ఐదు లక్షల వరకు ఉండగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

సమాచారమును పొందుటకు రిజిస్ట్రారుకు అధికారము.

38.(1) ఈ చట్టపు నిబంధనలను పాటించు ప్రయోజనముల నిమిత్తము, రిజిస్ట్రారు తాను అవసరమని తలచునట్టిసమాచారమును పొందుటకు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ఎవరేని ప్రస్తుత భాగస్వామి లేదా పూర్వపు భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి, లేదా ఉద్యోగితో సహా ఎవరేని వ్యక్తిని యుక్తమైన కాలావధిలోపల అతనికి వ్రాతపూర్వకముగా ఏదేని ప్రశ్నకు సమాధానము లేదా ఏదేని ప్రఖ్యానము చేయవలసిందని లేదా ఏవేని వివరణలు లేదా వివరములను అందచేయమని కోరవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన ఎవరేని వ్యక్తి యుక్తమైన కాలావధి లోపల లేదా రిజిస్ట్రారు ఇచ్చిన కాలావధి లోపల రిజిస్ట్రారుచే కోరబడినట్టి ప్రశ్నకు సమాధానము ఇవ్వని యెడల లేదా అట్టి ప్రఖ్యానము చేయని యెడల, లేదా సమాధాన మునకు లేదా ప్రఖ్యానమునకు లేదా అట్టి వ్యక్తి సమకూర్చిన వివరణలకు లేదా వివరములకు రిజిస్ట్రారు సంతృప్తి చెందని యెడల ఆ వ్యక్తిని తన సమక్షమున లేదా ఇన్-స్పెక్టరు లేదా ఈ విషయములో రిజిస్ట్రారు పదాభిదానముచేయబడిన ఎవరేని ఇతర ప్రభుత్వ అధికారి సమక్షమున అట్టి ప్రశ్నకు సమాధానము ఇచ్చుటకు లేదా అట్టి ప్రఖ్యానము చేయుటకు లేదా సందర్భానుసారం అట్టి వివరణలు సమకూర్చుటకు హాజరు కావలసిందని సమను చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రారు చేసిన ఏవేని సమనులను లేదా అభ్యర్థన లను పాటించుటలో శాసనసమ్మత హేతువు లేకుండా విఫలమైన ఎవరేని వ్యక్తి రెండు వేల రూపాయలకు తక్కువ కాని అయితే ఇరువది ఐదు వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

అపరాధములకు రాజీపడుట.

39. కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టము క్రింద జరిమానాతో మాత్రమే శిక్షించబడదగు ఏదేని అపరాధమును, దానికి విహితపరచబడునట్టి గరిష్ఠ జరిమానాకు విస్తరించగల మొత్తాన్ని ఆ అపరాధమును చేసినట్లు సహేతుకముగా అనుమానించబడిన వ్యక్తి నుండి వసూలు చేయుట ద్వారా రాజీ చేయవచ్చును.

పాత రికార్డులను నాశనమొనర్చుట.

40. రిజిస్ట్రారు, తన వద్ద వాస్తవిక ప్రరూపము లేదా ఎలక్ట్రానిక్ ప్రరూపములో దాఖలు చేయబడిన లేదా రిజిస్టరు చేయబడిన ఏదేని దస్తావేజును విహితపరచబడునట్టి నియమములననుసరించి నాశనమొనర్చవచ్చును.

రిటర్నులు మొదలగు వాటిని తయారుచేయు విధి నిర్వహణను అమలుచేయుట.

41.(1) ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఈ క్రింది వాటిని పాటించుటలో,-

(ఎ) ఈ చట్టపు ఏవేని నిబంధనలను లేదా ఏదేని రిటర్ను, ఖాతా లేదా ఇతర దస్తావేజు లేదా ఏదేని విషయానికి సంబంధించిన నోటీసు ఇచ్చుటలో రిజిస్ట్రారుకు దాఖలు చేయు ఏదేని రీతిలోని ఏవేని ఇతర న్యాయపరమైన ఆవశ్యకతలను; లేదా

(బి) ఏదేని దస్తావేజును సవరించవలసిందని లేదా పూర్తిచేయవలసిందని మరియు తిరిగి సమర్పించవలసిందని లేదా క్రొత్త దస్తావేజును సమర్పించవలసిందని రిజిస్ట్రారు చేసిన ఏదేని అభ్యర్ధనను

పాటించుటలో వ్యతిక్రమణ జరిగిన యెడల, పదు నాలుగు రోజుల లోపల ఆ వ్యతిక్రమణను సరిచేయమని పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు నోటీసు ఇచ్చిన తరువాత కూడ అది సరిచేయుటలో వైఫల్యము చెందిన యెడల, రిజిస్ట్రారుచే దరఖాస్తు చేయబడిన మీదట, ట్రిబ్యునలు, సదరు భాగస్వామ్యమును లేదా దాని పదాభిదానము చేయబడిన భాగస్వాములను లేదా దాని భాగస్వాములను ఆ వ్యతిక్రమణను ఉత్తరువులో నిర్దిష్టపరచినట్టి కాలావధిలోపల సరిచేయమని ఆదేశించవచ్చును.

(2) అట్టి ఉత్తర్వులో దరఖాస్తుకు అయిన అన్ని ఖర్చులను మరియు ఇతర ఆనుషంగిక ఖర్చులను కూడా సదరు భాగస్వామ్యము భరించవలెనని నిబంధించవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు ఈ చట్టపు ఏవేని ఇతర నిబంధనల అమలు లేదా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము ఈ పరిచ్ఛేదములో నిర్దేశించిన ఏదేని వ్యతిక్రమణ విషయములో ఏదేని ఇతర శాసనం విధించు పెనాల్టీలను పరిమితం చేయదు.

## అధ్యాయము - 8

## భాగస్వామ్య హక్కుల కేటాయింపు మరియు బదిలీ.

భాగస్వామి యొక్క బదిలీచేయదగు హితము.

42.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క లాభ నష్టాలలోని వాటాలపై భాగస్వామి యొక్క హక్కులు మరియు సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క కరారుననుసరించి పంపిణీలను పొందుటలో పూర్తిగా గాని లేదా భాగతఃగాని బదిలీచేయదగి ఉండును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)ని పురస్కరించుకొని ఎవరేని భాగస్వామి ఏదేని తన హక్కును బదిలీ చేయడము వలన, ఆతను పరిమితదాయిత్వ భాగస్వామ్యము నుండి విడిపోయినట్లు లేదా విఘటన మొనర్చుకున్నట్లు మరియు పరిసమాప్తి చేసుకున్నట్లుకాదు.

(3) ఈ పరిచ్ఛేదమును పురస్కరించుకొని జరిగిన హక్కు బదిలీ వలన, అట్టి బదిలీని పొందిన లేదా కేటాయింపు పొందిన వ్యక్తికి, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క యాజమాన్య నిర్వహణలో లేదా దాని కార్యకలాపాలలో పాల్గొనుటకు లేదా పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు అందుబాదులో ఉన్న లావాదేవీల సమాచారాన్ని పొందుటకు హక్కు ఉండదు.

## అధ్యాయము - 9

## దర్యాప్తు.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారముల దర్యాప్తు.

43.(1) కేంద్ర ప్రభుత్వము, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములను దర్యాప్తుచేయుటకుగాను ఒకరు లేదా అంతకంటె ఎక్కువ మంది సమర్థులైన వ్యక్తులను ఇన్-స్పెక్టర్లుగా నియమించవలెను, మరియు ఈ క్రింది సందర్భాలలో అది ఆదేశించినట్టి రీతిలో దానిపై నివేదిక సమర్పించవలెను,-

(ఎ) ట్రిబ్యునలు, స్వయంగా దాని లేదా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క మొత్తము భాగస్వాములలో 1/5వ (ఐదవ) వంతు మందికి తక్కువ కాని వారి నుండి దరఖాస్తు పొందిన మీదట, ఉత్తర్వు ద్వారా పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములను దర్యాప్తు జరిపించవలసి ఉంటుందని ప్రఖ్యానించినపుడు; లేదా

(బి) ఏదేని న్యాయస్థానము, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములను దర్యాప్తు జరిపించవలసి ఉంటుందని ఉత్తర్వు ద్వారా ప్రఖ్యానించినపుడు.

(2) కేంద్ర ప్రభుత్వము, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములను దర్యాప్తుచేయుటకు మరియు ఆదేశించునట్టి రీతిలో అది దానిపై నివేదికను సమర్పించుటకు ఒకరు లేదా అంతకంటే ఎక్కువమంది సమర్థులైన వ్యక్తులను ఇన్ స్పెక్టర్లుగా నియమించవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2)ను పురస్కరించుకొని ఈ క్రింది సందర్భములలో ఇన్ స్పెక్టర్లను నియమించవచ్చును,-

(ఎ) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క మొత్తము భాగస్వామ్యములలో 1/5వ (ఐదవ) వంతు మందికి తక్కువగాని భాగస్వాములు బలపరచే సాక్ష్యాధారం తోను విహితపరచబడునట్టి సెక్యూరిటీ పైకముతోను దరఖాస్తు చేసిన యెడల; లేదా

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము తన వ్యవహారములను దర్యాప్తుచేయ వలసిందని దరఖాస్తు చేసిన యెడల; లేదా

(సి) ఈ క్రింది పరిస్థితులు సూచిస్తున్నట్లు కేంద్రప్రభుత్వము భావించిన యెడల,-

(i) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము తన ఋణదాతలు, భాగస్వాములు లేదా ఎవరేని ఇతర వ్యక్తులను మోసగించి అపహరించే ఉద్దేశంతో దాని వ్యాపారలావాదేవీలు జరుగుచున్నవని లేదా అట్లు జరిగినవనియు, మోసపూరిత లేదా న్యాయ విరుద్ధ ప్రయోజనములకు లేదా కొంత మంది లేక ఎవరేని ఇతర భాగస్వాములకు నిరంకుశ లేదా అనుచిత ప్రతికూల ప్రభావం కలిగే రీతిలోను లేదా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఏదేని కపటోద్దేశంతో లేదా శాసనవ్యతిరేక ప్రయోజనం కొరకు వ్యాపారము చేయుచున్నదని లేదా నిర్వహించినదనీ; లేదా

(ii) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారాలు ఈచట్టపు నిబంధనల ననుసరించి జరుపబడుట లేదని; లేదా

(iii) రిజిస్ట్రారు నుండి లేదా ఏదేని ఇతర దర్యాప్తు లేక క్రమబద్ధీకరణ ఏజెన్సీ నుండి నివేదిక అందిన మీదట సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములను దర్యాప్తు చేయవలసి ఉన్నదనుటకు తగినన్ని కారణములున్నవని.

దర్యాప్తు కొరకు భాగస్వాములచే దరఖాస్తు.

44. 43వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ఎ) క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు చేయు దరఖాస్తు దర్యాప్తు జరిపించవలసి ఉన్నదనుటకు సరియైన కారణమున్నదని తెలియజేసేందుకు ఇన్‌స్పెక్టరు నియామకమునకు ముందు ట్రిబ్యునలు కోరునట్టి సాక్ష్యాధారముతో బలపరచవలెను మరియు కేంద్ర ప్రభుత్వము, దర్యాప్తు జరుపుటకు అగుఖర్చుల చెల్లింపు నిమిత్తము, విహితపరచబడునట్టి మొత్తమునకు దరఖాస్తుదారుల నుండి సెక్యూరిటీని కోరవచ్చును.

ఫర్మ్, నిగమిత నికాయము లేదా అసోసియేషనును ఇన్‌స్పెక్టరుగా నియమించరాదు.

45. ఫర్మ్, నిగమిత నికాయము లేదా ఇతర అసోసియేషనును ఇన్-స్పెక్టరుగా నియమించరాదు.

సంబంధిత ప్రతిపత్తులు మొదలైన వాటి యొక్క వ్యవహారములలో దర్యాప్తును నిర్వహించుటకు ఇన్‌స్పెక్టర్లకు అధికారము.

46.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములను దర్యాప్తు చేయుటకు కేంద్ర ప్రభుత్వము నియమించిన ఇన్-స్పెక్టరు, సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యముతో గతంలో సంబంధము కలిగి ఉండిన లేదా ప్రస్తుతము సంబంధము కలిగి ఉంటున్న ఏదేని ప్రతిపత్తి యొక్క వ్యవహారములను లేదా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క ఎవరేని ప్రస్తుత లేదా పూర్వపు భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి వ్యవహారములను కూడా దర్యాప్తు చేయవలసిన అవసరం ఉందని భావించిన యెడల ఆవిధముగా చేయుటకు కూడా సదరు ఇన్-స్పెక్టరు అధికారము కలిగి ఉండి మరియు ఇతర ప్రతిపత్తి లేదా భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన

భాగస్వామి యొక్క వ్యవహారములపై నివేదికను పొందుపరచి దానిపై అతని దర్యాప్తు ఫలితాలు సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారాలపై దర్యాప్తుకు సంబంధించిన దని తాను భావించునంత మేరకు వినియోగించుకొనవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఏదేని ప్రతిపత్తి లేదా భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి విషయంలో, అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమోదము లేకుండా దానియొక్క లేదా అతని యొక్క వ్యవహారములపై ఇన్ స్పెక్టరు తనకుగల అధికారముతో దర్యాప్తు జరిపి, దానిపై నివేదిక పంపే అధికారాన్నీ వినియోగించరాదు:

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఆమోదమును మంజూరు చేయుటకు ముందు కేంద్ర ప్రభుత్వము, అట్టి ఆమోదము ఎందుకు మంజూరుచేయరాదో కారణము చూపుటకు ప్రతిపత్తికి లేదా భాగస్వామికి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామికి సబబైన అవకాశము ఇవ్వవలెను.

దస్తావేజులను మరియు సాక్ష్యమును దాఖలు చేయుట.

47.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పదాభిదానము చేయబడిన భాగస్వామి మరియు భాగస్వాముల కర్తవ్యమై ఉండును, అవి ఏమనగా,-

(ఎ) కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా సందర్భానుసారము ఇతర ప్రతిపత్తికి చెందిన లేదా సంబంధించి, వారి అభిరక్ష లేదా స్వాధీనములో ఉన్న అన్ని పుస్తకములు మరియు పత్రములను భద్రపరచి వాటిని ఇన్ స్పెక్టరు లేదా ఈ విషయంలో ఆయనచే ప్రాధికార మీయబడిన ఎవరేని వ్యక్తి సమక్షమున దాఖలు చేయుట; మరియు

(బి) దర్యాప్తుకు సంబంధించి, సముచితంగా తాము ఇవ్వగల అన్ని విధాల సహాయాన్నంతటిని ఇన్-స్పెక్టరుకు ఇతరవిధంగా అందించడం.

(2) కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో, ఇన్ స్పెక్టరు, తన దర్యాప్తు నిమిత్తం అట్టి సంబంధిత సమాచారమును సమకూర్చుట లేదా అట్టి పుస్తకములు, మరియు పత్రములను సమర్పించుట లేదా అవసరమైన యెడల, తనకు లేదా ఈ విషయములో తాను ప్రాధికారము ఇచ్చిన ఎవరేని వ్యక్తికి తాను అవసరమని భావించునట్టి సమాచారమును సమకూర్చవలెనని లేదా అట్టి పుస్తకములు మరియు పత్రములను సమర్పించవలెననియు, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించినది కానట్టి ఏదేని ఇతర ప్రతిపత్తిని కోరవచ్చును.

(3) ఇన్-స్పెక్టరు, ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద సమర్పించబడిన ఏవేని పుస్తకములు మరియు పత్రములను ముప్పది రోజుల పాటు తన అభిరక్షలో ఉంచుకొని, అటు తరువాత వాటిని పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు, ఇతర

ప్రతిపత్తికి లేదా సదరు పుస్తకములు, పత్రములు ఎవరి ద్వారా లేదా ఎవరి తరఫున సమర్పించ బడినవో అట్టి వ్యక్తికి తిరిగి ఇచ్చి వేయవలెను:

అయితే, ఇన్-స్పెక్టరు, మరల అవసరం వచ్చినపుడు ఆ పుస్తకములు మరియు పత్రములను తిరిగి కోరవచ్చును:

అంతేకాక, ఆ పుస్తకముల మరియు పత్రముల ధ్రువీకృత నకళ్లు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఇన్-స్పెక్టరుకు సమర్పించబడిన యెడల, ఆ పుస్తకములను, పత్రములను సంబంధిత ప్రతిపత్తికి లేదా వ్యక్తికి తిరిగి ఇచ్చివేయవలెను.

(4) ఇన్ స్పెక్టరు ప్రమాణముపై ఈ క్రింది వారిని పరీక్షించవచ్చును-

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన ఎవరేని వ్యక్తులను;

(బి) కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా సందర్భానుసారము ఏదేని ఇతర ప్రతిపత్తి యొక్క వ్యవహారములకు సంబంధించిన ఎవరేని ఇతర వ్యక్తిని; మరియు

(సి) ఆ విధముగా ప్రమాణమును చేయించవచ్చును మరియు అందునిమిత్తం తన సమక్షమున స్వయంగా హాజరు కావలసిందని ఎవరేని అట్టి వ్యక్తులను కోరవచ్చును.

(5) సబబైన కారణము లేకుండా ఈ క్రింది విషయంలో-

(ఎ) కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదముతో ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అది అతని బాధ్యతగా సమర్పించవలసిన ఏదేని పుస్తకము లేదా పత్రమును ఇన్-స్పెక్టరుకు లేదా ఈ విషయములో ఆతను ప్రాధికార మిచ్చిన ఎవరేని వ్యక్తికి దాఖలు చేయుటలో; లేదా

(బి) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అది అతని బాధ్యతగా సమర్పించవలసిన ఏదేని సమాచారమును ఇచ్చుటలో; లేదా

(సి) ఉప-పరిచ్ఛేదము (4) క్రింద స్వయంగా ఇన్ స్పెక్టరు సమక్షమున హాజరు కావలసిందని కోరబడినపుడు హాజరగుట లేదా ఆ ఉప-పరిచ్ఛేదమును పురస్కరించుకొని తనకు వేసిన ఏదేని ప్రశ్నకు సమాధానమిచ్చుటలో; లేదా;

(డి) ఏదేని పరీక్ష తాలూకు టిప్పణులపై సంతకము చేయుటలో,

విఫలం చెందిన లేదా నిరాకరించిన ఎవరేని వ్యక్తి, రెండు వేల రూపాయలకు తక్కువ కాని అయితే ఇరువది ఐదువేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు వ్యతిక్రమణ కొనసాగుతున్న సందర్భములో అట్టి మొదటి రోజు తరువాత ప్రతి ఒక రోజుకు యాభై రూపాయలకు తక్కువ కాని అయితే ఐదు వందల రూపాయల వరకు ఉండగల తదుపరి జరిమానాతోను శిక్షించబడదగి ఉండవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ఏదేని పరీక్ష తాలూకు టిప్పణిను వ్రాతమూలకముగా తీసుకొని ప్రమాణ పూర్వకంగా ఎవరి పరీక్ష జరిగినదో సదరు వ్యక్తి సంతకము చేసిన పిమ్మట, ఆ విధంగా ప్రమాణ పూర్వకంగా పరీక్షించిన వ్యక్తికి అట్టి టిప్పణి ప్రతిని అందజేయవలెను, అటు తర్వాత ఇన్ స్పెక్టరు దానిని సాక్ష్యముగా ఉపయోగించవచ్చును.

ఇన్ స్పెక్టరు దస్తావేజులను అభిగ్రహించుట.

48.(1) దర్యాప్తు జరుగు సమయంలో, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఇతర ప్రతిపత్తి లేదా దానికి సంబంధించిన లేదా భాగస్వామి లేదా పదాభిదానము చేయబడి భాగస్వామి యొక్క పుస్తకములు మరియు పత్రములు నాశనమొనర్చబడునని, వికృతపరచుబడునని, మార్పుచేయబడునని, తారుమారు చేయబడునని లేదా గుప్తపరచబడునని విశ్వసించుటకు సబబైన ఆధారం గలదని ఇన్-స్పెక్టరు భావించిన యెడల, మొదటి తరగతి మేజిస్ట్రేటు లేదా సందర్భానుసారం అధికారితా పరిధి కలిగిన మహానగర మేజిస్ట్రేటుకు అట్టి పుస్తకములు మరియు పత్రములను అభిగ్రహించు ఉత్తర్వు కొరకు దరఖాస్తు చేయవచ్చును.

(2) ఇన్ స్పెక్టరు దరఖాస్తును పర్యాలోచించి అతని వివరణను ఆకర్ణించిన తరువాత మేజిస్ట్రేటు అవసరమని భావించినట్లయితే, ఉత్తర్వు ద్వారా ఈ క్రింది విధముగా ఇన్ స్పెక్టరుకు ప్రాధికారమునీయవచ్చును-

(ఎ) అట్టి పుస్తకములు మరియు పత్రములు ఉంచబడిన స్థలము లేదా స్థలములలో తగినట్టి సహాయముతో అందు ప్రవేశించుటకు;

(బి) ఉత్తర్వులో నిర్దిష్టపరచిన రీతిలో అట్టి స్థలము లేదా స్థలములను సోదా చేయుటకు; మరియు

(సి) ఇన్ స్పెక్టరు, తన దర్యాప్తు నిమిత్తము అవసరమని భావించునట్టి పుస్తకములు మరియు పత్రములను అభిగ్రహించుటకు.

(3) ఇన్ స్పెక్టరు, తన దర్యాప్తు పూర్తి చేయునంత వరకు అవసరమగు కాలావధికి మించకుండా ఈ పరిచ్ఛేదము క్రింద అభిగ్రహించబడిన పుస్తకములు మరియు పత్రములను తన అభిరక్షణలో ఉంచుకొనవలెను. అటు తరువాత ఎవరి అభిరక్ష లేదా అధికారములో అవి అభిగ్రహించబడినవో వాటిని సంబంధిత ప్రతిపత్తి లేదా వ్యక్తికి తిరిగి ఇచ్చివేయవలెను, మరియు అట్టి తిరిగి ఇచ్చి వేసిన దానిని మేజిస్ట్రేటుకు తెలియపరచవలెను:

అయితే, అభిగ్రహించబడిన పుస్తకములు మరియు పత్రములను నిరంతరంగా ఆరు నెలల కాలావధికి మించి తన స్వాధీనము నందు ఉంచుకొనరాదు:

అంతేకాక, పైన తెలియజేసిన విధముగా అట్టి పుస్తకములు మరియు పత్రములను తిరిగి ఇచ్చివేయుటకు ముందు ఇన్ స్పెక్టరు వాటిపై లేదా వాటి యొక్క ఏదేని భాగములో గుర్తింపు చిహ్నములను వ్రాసి ఉంచవలెను.

(4) ఈ పరిచ్ఛేదములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతీ సోదా లేదా అభిగ్రహణమును అందుకు సంబంధించి, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క నిబంధనల ననుసరించి నిర్వహించవలసి ఉండును. ఆ స్మృతి క్రింద అందుకు సంబంధించిన సోదాలు మరియు అభిగ్రహణలు చేయవచ్చును.

1974లోని 2వ చట్టము.

ఇన్‌స్పెక్టరు యొక్క నివేదిక.

49.(1) కేంద్ర ప్రభుత్వము, మధ్యకాలీన నివేదికలు తయాయ చేయవలసిందని ఆదేశించిన యెడల ఇన్-స్పెక్టర్లు వాటిని తయారు చేసి ఆ ప్రభుత్వానికి సమర్పించవలెను మరియు దర్యాప్తు పూర్తి అయిన తరువాత తుది నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ వలెను. ఏదేని అట్టి నివేదిక కేంద్ర ప్రభుత్వం ఆదేశించునట్టి రీతిలో వ్రాతపూర్వకముగా లేదా ముద్రిత రూపంలో ఉండవలెను.

(2) కేంద్ర ప్రభుత్వము-

(ఎ) ఇన్-స్పెక్టర్లు తయారు చేసిన (మధ్యకాలీన నివేదికకానట్టి) ఏదేని నివేదిక ప్రతిని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్టర్డు కార్యాలయము నకు మరియు ఏదేని ఇతర ప్రతిపత్తికి లేదా వ్యవహరించిన వ్యక్తికి లేదా నివేదికకు సంబంధించిన వారికికూడా అందజేయవలెను; మరియు

(బి) తాను సరియైనదని భావించినచో, వారి అభ్యర్థనపై మరియు విహితపరచబడు నట్టి ఫీజు చెల్లించిన మీదట ఎవరేని వ్యక్తికి లేదా సంబంధిత ప్రతిపత్తికి లేదా నివేదిక ప్రభావము చూపగల వారికి దాని యొక్క ఒక్క ప్రతిని సమకూర్చ వచ్చును.

అభియోగము.

50. 49వ పరిచ్ఛేదము క్రింది నివేదికననుసరించి, పరిమిత దాయిత్వ భాగస్వామ్య మునకు సంబంధించిన లేదా ఏదేని ఇతర ప్రతిపత్తికి సంబంధించిన ఎవరేని వ్యక్తి వ్యవహారములు దర్యాప్తు చేయబడినపుడు, ఆతడు బాధ్యుడు కాదగిన ఏదేని అపరాధము విషయంలో దోషిగా భావించబడిన యెడల, ఆ అపరాధము కొరకు అట్టి వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వము అభియోగం చేయవచ్చును. సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము లేదా సందర్భానుసారము ఇతర ప్రతిపత్తి యొక్క భాగస్వాములు, పదాభిదానము చేయబడిన భాగస్వాములు, ఇతర ఉద్యోగులు మరియు ఏజెంట్లు ఆ అభియోగమునకు సంబంధించి తాము యుక్తముగా ఇవ్వగలిగినంతటి సహాయాన్ని కేంద్ర ప్రభుత్వమునకు అందించవలసి ఉండును.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పరిసమాప్తి కొరకు దరఖాస్తు.

51. ఈ చట్టము క్రింద లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద, ఏదేని అట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పరిసమాప్తి మొనర్చబడ వలసి వచ్చిన యెడల మరియు 49వ పరిచ్ఛేదము క్రింది ఏదేని అట్టి నివేదికననుసరించి

43వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (సి) యొక్క ఉప-ఖండము (i) లేదా ఉప-ఖండము (ii)లో నిర్దేశించినట్టి ఏవేని పరిస్థితుల కారణంగా ఆవశ్యకమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడిన యెడల, ట్రిబ్యునలు ద్వారా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము ఇది వరకే పరిసమాప్తి మొనర్చబడిననే తప్ప, అది పరిసమాప్తి మొనర్చ బడుట న్యాయ మరియు సమంజసమనే ఆధారముపై సదరు భాగస్వామ్యము పరిసమాప్తి కొరకు ఒక పిటీషనును, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వముచే ప్రాధికారమొసగబడిన ఎవరేని వ్యక్తి ద్వారా ట్రిబ్యునలుకు సమర్పించునట్లు చేయవలెను.

నష్టములు లేదా ఆస్తిని రాబట్టుట కొరకు చర్యలు.

52. 49వ పరిచ్ఛేదము క్రింది ఏదేని నివేదికననుసరించి, ప్రజాహితము నిమిత్తము, దర్యాప్తు చేపట్టబడిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఏదేని ఇతర ప్రతిపత్తి యొక్క వ్యవహారముల విషయములో చర్యలు ప్రారంభించవలసి ఉన్నదని కేంద్ర ప్రభుత్వమునకు తోచిన యెడల,-

(ఎ) అట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా అట్టి ఇతర ప్రతిపత్తి యొక్క పురోభివృద్ధి లేదా రూపకల్పన లేదా వ్యవహారముల యాజమాన్యమునకు సంబంధించి ఏదేని మోసము, దుర్వర్తన లేక ఇతర చెడునడవడి విషయములో సంభవించిన నష్టములను రాబట్టుట కొరకు; లేదా

(బి) దుర్వినియోగముగా లేదా అక్రమముగా ఉంచుకొనబడిన సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ప్రతిపత్తి యొక్క ఏదేని ఆస్తిని రాబట్టుట కొరకు

అందు నిమిత్తము కేంద్ర ప్రభుత్వము స్వయంగా చర్యలు ప్రారంభించవచ్చును.

దర్యాప్తు కొరకు అయిన ఖర్చులు.

53.(1) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే నియమించబడిన ఇన్ స్పెక్టరు నిర్వహించిన దర్యాప్తు లేదా అందుకు ఆనుషంగికమైన విషయముల కొరకు అయిన ఖర్చులను తొలుత కేంద్ర ప్రభుత్వము భరించవలెను. కాని ఈ క్రింది వ్యక్తులు ఈ క్రింద పేర్కొనిన మేరకు అట్టి ఖర్చులను కేంద్ర ప్రభుత్వమునకు తిరిగి చెల్లించుటకు బాధ్యులై యుందురు, అవేవనగా:-

(ఎ) అభియోగముపై దోషస్థాపితుడైన ఎవరేని వ్యక్తి లేదా 52వ పరిచ్ఛేదము వలన తేబడిన చర్యలలో నష్టముల చెల్లింపునకు లేదా ఏదేని ఆస్తిని పునరుద్ధరించుటకు ఉత్తర్వు చేయబడిన ఎవరేని వ్యక్తి, అట్లు దోషస్థాపితుని చేసిన న్యాయస్థానము నిర్దిష్టపరచునంత మేరకు సదరు ఖర్చులను చెల్లించు టకు లేదా అట్టి నష్టముల చెల్లింపు కొరకు లేదా సందర్భానుసారముగా అట్టి ఆస్తిని పునరుద్ధరించుట కొరకు ఉత్తర్వు చేయబడిన వ్యక్తి;

(బి) చర్యల ఫలితంగా రాబట్టిన ఏదేని మొత్తము లేదా ఆస్తి యొక్క పైకము లేదా విలువ మేరకు పైన చెప్పిన చర్యలు ఏ ప్రతిపత్తి పేరుతో ప్రారంభించబడినవో ఏదేని అట్టి ప్రతిపత్తి; మరియు

(సి) దర్యాప్తు ఫలితంగా, 50వ పరిచ్ఛేదమును పురస్కరించుకొని అభియోగము ప్రారంభించబడిననే తప్ప,-

(i) ఇన్ స్పెక్టరు నివేదిక ద్వారా వ్యవహరించే ఏదేని ప్రతిపత్తి, భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా ఎవరేని ఇతర వ్యక్తి, కేంద్ర ప్రభుత్వము ఇతరవిధముగా ఆదేశించిననే తప్ప, ఖర్చులు యావత్తును కేంద్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించుటకు బాధ్యులై ఉండును; మరియు

(ii) 43వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ఎ) యొక్క నిబంధనలను పురస్కరించుకొని ఇన్ స్పెక్టరు నియమించ బడినపుడు, దర్యాప్తు కొరకైన దరఖాస్తుదారులు, ఏదైన కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి మేరకు బాధ్యులై ఉండవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)ని పురస్కరించుకొని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఇతర ప్రతిపత్తి ఏదేని మొత్తమునకు బాధ్యత వహించవలసి ఉన్నపుడు ఆ ఖండములో పేర్కొనబడిన పైకములు లేదా ఆస్తిపై ప్రథమత: ప్రభారమగును.

(3) ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి) యొక్క ఉప ఖండము (i) క్రింద ఏదేని పరిమితదాయిత్వ భాగస్వామ్యము, ఇతర ప్రతిపత్తి, భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా ఎవరేని ఇతర వ్యక్తి ఖర్చుల మొత్తము విషయములో వసూలు చేయదగిన భూమిశిస్తు బకాయిలవలె కేంద్ర ప్రభుత్వమునకు తిరిగి చెల్లించుటకు బాధ్యులై ఉండును.

(4) ఈ పరిచ్ఛేదము నిమిత్తము కేంద్రప్రభుత్వము చేసిన లేదా 52వ పరిచ్ఛేదమును పురస్కరించుకొని చేయబడిన చర్యలకు సంబంధించిన ఏవేని వ్యయములు లేదా ఖర్చులను దర్యాప్తుకొరకైన ఖర్చులుగా పరిగణించవలెను.

ఇన్ స్పెక్టరు యొక్క నివేదిక సాక్ష్యముగా ఉండుట.

54. ఈ చట్టపు నిబంధనల క్రింద నియమించబడిన ఎవరేని ఇన్ స్పెక్టరు లేదా ఇన్-స్పెక్టర్ల యొక్క ఏదేని నివేదిక ప్రతిని విహితపరచబడునట్టి ఏదేని రీతిలో అధిప్రమాణీ కరించబడినపుడు, నివేదికలో పొందుపరచబడిన ఏదేని విషయమునకు సంబంధించి ఏవేని శాసనిక చర్యలలో సాక్ష్యముగా ప్రవేశపెట్టుటకు స్వీకారయోగ్యమగును.

## అధ్యాయము 10
## పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోనికి పరివర్తన.

ఒక ఫర్మ్ నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

55. ఈ అధ్యాయపు నిబంధనలు మరియు 2వ అనుసూచిని అనుసరించి ఒక ఫర్మ్‌ను పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చేయవచ్చును.

ప్రైవేటు కంపెనీ నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

56. ఈ అధ్యాయపు నిబంధనలు మరియు 3వ అనుసూచిని అనుసరించి ఒక ప్రైవేటు కంపెనీని పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోనికి పరివర్తన చేయవచ్చును.

జాబితాలో చేర్చబడని పబ్లికు కంపెనీని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

57. ఈ అధ్యాయపు నిబంధనలు మరియు 4వ అనుసూచిని అనుసరించి జాబితాలో చేర్చబడని ఒక పబ్లికు కంపెనీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చేయవచ్చును.

రిజిస్ట్రీకరణ మరియు పరివర్తన ప్రభావము.

58.(1) రిజిస్ట్రారు, ఈ చట్టపు నిబంధనలు మరియు అందుచేయబడిన నియమములకు అధ్యదీనమై ఫర్మ్, ప్రైవేటు కంపెనీ లేదా సందర్భానుసారము జాబితాలో చేర్చబడని పబ్లికు కంపెనీ 2వ అనుసూచి, 3వ అనుసూచి సందర్భానుసారము 4వ అనుసూచిలోని నిబంధనలు పాటించినవని సంతృప్తి చెందిన మీదట అట్టి అనుసూచి క్రింద సమర్పించబడిన దస్తావేజులను రిజిస్టరు చేసి, రిజిస్ట్రీకరణ ధ్రువపత్రాన్ని జారీచేయవలెను. సదరు రిజిస్ట్రీకరణ ధ్రువపత్రం రిజిస్ట్రారు నిర్ణయించునట్టి ప్రరూపములో ఉండవలెను. సదరు ధ్రువపత్రములో నిర్దిష్టపరచబడిన తేదీన మరియు అప్పటి నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడినట్లు అందు పేర్కొనడం జరుగుతుంది:

అయితే, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రిజిస్ట్రీకరణ తేదీ నుండి పదునైదు దినముల లోపల భారత భాగస్వామ్య చట్టము, 1932 నిబంధనల క్రింద లేదా సందర్భానుసారము కంపెనీల చట్టము, 1956 నిబంధనల క్రింద రిజిస్టరైన సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము మరియు దాని పరివర్తన వివరములను ఫర్మ్‌ల రిజిస్ట్రారుకు లేదా సందర్భాను సారముగా కంపెనీల రిజిస్ట్రారుకు విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలో తెలియజేయవలెను.

1932లోని 9వది.
1956లోని 1వది.

(2) అట్టి పరివర్తన జరిగిన మీదట, ఫర్మ్ యొక్క భాగస్వాములు లేదా ప్రైవేటు కంపెనీ లేదా సందర్భానుసారము జాబితాలో చేర్చబడని పబ్లికు కంపెనీ వాటాదారులు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు దేనికైతే అట్టి ఫర్మ్ లేదా అట్టి కంపెనీ పరివర్తన

చెందినదో మరియు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు వారి వారికి వర్తించదగు 2వ అనుసూచి, 3వ అనుసూచి లేదా సందర్భానుసారము 4వ అనుసూచి నిబంధనలకు బద్ధులై ఉండవలెను.

(3) అట్టి పరివర్తన జరిగిన మీదట, రిజిస్ట్రీకరణ ధ్రువపత్రపు తేదీన మరియు అప్పటి నుండి పరివర్తన ప్రభావములు 2వ అనుసూచి, 3వ అనుసూచి లేదా సందర్భానుసారము 4వ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన విధముగా ఉండును.

(4) ప్రస్తుతము అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, 2వ అనుసూచి, 3వ అనుసూచి లేదా సందర్భానుసారము 4వ అనుసూచి క్రింద జారీ చేయబడిన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములో నిర్దిష్టపరచిన రిజిస్ట్రీకరణ తేదీన మరియు అప్పటి నుండి,-

(ఎ) ఈ చట్టము క్రింద రిజిస్టరైన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములో నిర్దిష్టపరచిన పేరుతో పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఒకటి ఉండవలెను;

(బి) ఫర్ములో లేదా సందర్భానుసారము కంపెనీలో నిహితమైన అన్ని సాకార (చర మరియు స్థిర) మరియు నిరాకార ఆస్తి మరియు వాటికి సంబంధించిన అన్ని ఆస్తులు, హితములు, హక్కులు, విశేషాధికారములు, దాయిత్వములు, బాధ్యతలు, ఫర్మ యొక్క లేదా సందర్భానుసారము కంపెనీ యొక్క పూర్తి అధీన బద్ధత, తదుపరి పూచీ, చర్య లేదా కార్యము లేకుండా పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు బదిలీ కావలెను మరియు అందు నిహితమై యుండును; మరియు

(సి) ఫర్మ లేదా సందర్భానుసారముగా కంపెనీ విఘటన చేయబడినట్లు భావించవలెను మరియు దానిని ఫర్ముల రిజిస్ట్రారు లేదా సందర్భానుసారముగా కంపెనీల రిజిస్ట్రారు యొక్క రికార్డుల నుండి తొలగించవలెను.

## అధ్యాయము - 11

## విదేశీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యములు.

విదేశీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యములు.

1956లోని 1వది.

59. భారతదేశము లోపల, విదేశీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యములు తమ వ్యాపారమును స్థాపించు ప్రదేశములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము నియమములు చేయవచ్చును. మరియు కంపెనీల చట్టము, 1956 యొక్క నిబంధనలు లేదా విహితపరచబడునట్టి సంరచనతో అట్టి క్రమబద్ధీకరణ యంత్రాంగమును తమకు సముచిత మని తోచునట్టి మార్పులతో వాటిని వర్తింపజేస్తూ లేదా నిగమిత మొనర్చుతూ తమ వ్యాపారములను కొనసాగించుకొనవచ్చును.

## అధ్యాయము - 12

## పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల రాజీ, ఏర్పాటు లేదా పునర్నిర్మాణము

పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల రాజీ లేదా ఏర్పాటు.

60.(1) ఈ క్రింది విధముగా రాజీ లేదా ఏర్పాటు ప్రతిపాదించబడినపుడు,-

(ఎ) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు దాని ఋణదాతల మధ్య; లేదా

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు దాని భాగస్వాముల మధ్య పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఎవరేని ఋణదాత లేదా సదరు భాగస్వామ్యము యొక్క భాగస్వామి దరఖాస్తు చేసిన మీదట లేదా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పరిసమాపన మొనర్చబడుచున్న సందర్భములో దాని పరిసమాపకుడు ఋణదాతలు లేదా సందర్భానుసారము భాగస్వాముల సమావేశానికి ఉత్తర్వు చేసి విహితపరచబడునట్టి రీతిలో లేదా ట్రిబ్యునలు ఆదేశించునట్టి రీతిలో పిలువబడి, జరుపబడి మరియు దానిని నిర్వహించ వలెను.

(2) ఆ సమావేశములో నాల్గింట మూడు వంతుల మంది మెజారిటీ ఋణదాతలు లేదా సందర్భానుసారము భాగస్వాములు ఏదేని రాజీకి లేదా ఏర్పాటుకు అంగీకరించిన యెడల మరియు అందుకు ట్రిబ్యునలు ఉత్తర్వు ద్వారా మంజూరీ తెలిపిన యెడల, అట్టి రాజీకి లేదా ఏర్పాటుకు ఋణదాతలు అందరూ లేదా సందర్భానుసారము అందరు భాగస్వాములు మరియు సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము కూడా బద్ధులై ఉండవలెను లేదా ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము పరిసమాపన చేయబడుతున్నట్లైన యెడల దాని పరిసమాపకుడు మరియు దాని అంశదాయకులు కూడా సదరు రాజీకి లేదా ఏర్పాటుకు బద్ధులై ఉండవలెను:

అయితే, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు చేసిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఎవరేని ఇతర వ్యక్తి సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు చెందిన అన్ని ముఖ్యమైన విషయములను అఫిడవిట్టు లేదా ఇతర విధముగా వెల్లడించడమే కాకుండా, ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క అతినూతన ఆర్థిక పరిస్థితిని, దానికి సంబంధించిన చర్యలు ఏవేని దర్యాప్తు పెండింగు విషయాన్ని కూడా ట్రిబ్యునలుకు వెల్లడించిననే తప్ప, ట్రిబ్యునలు ఎట్టి రాజీ లేదా ఏర్పాటు మంజూరీ ఉత్తర్వును చేయరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ట్రిబ్యునలు చేసిన ఉత్తర్వుపై అది చేయబడిన తేదీ నుండి ముప్పది దినముల లోపల ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము రిజిస్ట్రారుకు దాఖలు చేయవలెను. ఆ విధముగా దాఖలు చేయబడిన తరువాతనే అది ప్రభావాన్ని కలిగి ఉండును.

(4) ఉప-పరిచ్ఛేదము (3)ను పాటించుటలో వ్యతిక్రమణ జరిగిన యెడల, సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము, దాని యొక్క పదాభిధానము చేయబడినప్రతి భాగస్వామి ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద ట్రిబ్యునలుకు దరఖాస్తు చేయబడిన తరువాత ఎప్పుడైనను, అది అంతిమంగా పరిష్కరించబడునంత వరకు తాను సముచితమని భావించునట్టి నిబంధనలపై పరిమితదాయిత్వ భాగస్వామ్యముపైని ఏదేని దావా లేదా చర్యను ప్రారంభించడాన్ని లేదా కొనసాగించడాన్ని నిలిపి వేయవచ్చును.

రాజీ లేదా ఏర్పాటును అమలుపరచుటకు ట్రిబ్యునలుకు అధికారము.

61.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము విషయములో రాజీ లేదా ఏర్పాటును మంజూరు చేయుచూ 60వ పరిచ్ఛేదము క్రింద ట్రిబ్యునలు ఉత్తర్వు చేయునపుడు, అది-

(ఎ) ఆ రాజీ లేదా ఏర్పాటును నెరవేర్చే విషయాన్ని పర్యవేక్షించడానికి అధికారము కలిగి ఉండును; మరియు

(బి) అట్టి ఉత్తర్వు చేయు సమయమున లేదా అటు తర్వాత ఏదైనా కాలములో ఆ రాజీ లేదా ఏర్పాటులో ఏదేని విషయానికి సంబంధించి లేదా ఆ రాజీ లేదా ఏర్పాటు సక్రమముగా పనిచేయుటకు అది అవసరమని భావించునట్టి మార్పులను చేయుటకు అట్టి ఆదేశములు ఇవ్వవచ్చును.

(2) 60వ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేయబడిన రాజీ లేదా ఏర్పాటు మార్పులతో లేదా అవి లేకుండా సంతృప్తికరంగా పనిచేయజాలదని పైన చెప్పబడిన ట్రిబ్యునలు సంతృప్తిచెందిన యెడల, తనంత తానుగాగాని లేదా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములలో హితము కలిగిన ఎవరేని వ్యక్తి దరఖాస్తు చేసిన మీదట, సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును పరిసమాపన మొనర్చుటకు ఉత్తర్వు చేయవచ్చును, మరియు అట్టి ఉత్తర్వు ఈ చట్టపు 64వ పరిచ్ఛేదము క్రింద చేయబడదగు ఉత్తర్వుగా భావించవలెను.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల యొక్క పునర్నిర్మాణము లేదా విలీనీకరణమునకు వీలు కలిగించే నిబంధనలు.

62.(1) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు 60వ పరిచ్ఛేదములో పేర్కొనినట్టి ఎవరేని వ్యక్తుల మధ్య ప్రతిపాదిత రాజీ లేదా ఏర్పాటు మంజూరు కొరకు ఆ పరిచ్ఛేదము క్రింద ట్రిబ్యునలుకు దరఖాస్తు చేయబడినపుడు మరియు ఈ క్రిందివిధముగా ట్రిబ్యునలుకు తెలియజేసిన,-

(ఎ) ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా పరిమితదాయిత్వ భాగస్వామ్యములు పునర్ నిర్మాణము లేదా ఏవేని రెండు లేక అంతకంటే ఎక్కువ పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల విలీనీకరణము కొరకైన పథకము నిమిత్తము లేదా వాటికి సంబంధించిన రాజీ లేదా ఏర్పాటు ప్రతిపాదించినచో; మరియు

(బి) ఆ పథకము క్రింద ఒక అధీనస్థ సంస్థ అంతయు లేదా అందలి ఏదేని భాగము ఏదేని సంబంధిత పథకములో పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క ఆస్తి లేదా దాయిత్వములు (ఈ పరిచ్ఛేదములో "బదిలీ చేయు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము"గా నిర్దేశించబడిన) మరొక పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు (ఈ పరిచ్ఛేదములో "బదిలీని పొందిన పరిమిత దాయిత్వ భాగస్వామ్యము"గా నిర్దేశించబడిన) బదిలీ చేయవలసి ఉంటుంది;

ట్రిబ్యునలు, రాజీ లేదా ఏర్పాటును మంజూరుచేయు ఉత్తర్వు ద్వారా గాని లేదా దరిమిలా ఉత్తర్వు ద్వారాగాని ఈ క్రింది అన్నీ లేదా ఏవేని విషయముల కొరకు నిబంధనలు చేయవచ్చును, అదిఏమనగా:-

(i) ఏదేని బదిలీచేయు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క మొత్తమంతటినీ లేదా అందలి ఏదేని భాగమును అధీనస్థ సంస్థ, ఆస్తి లేదా దాయిత్వములను బదిలీని పొందే పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు బదిలీచేయుట;

(ii) ఏదేని బదిలీచేయు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ద్వారా లేదా దానిపై పెండింగులో ఉన్న ఏవేని శాసనిక చర్యలు బదిలీని పొందే పరిమిత దాయిత్వ భాగస్వామ్యముచే కొనసాగింపు లేదా దానిపై;

(iii) బదిలీచేయు ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పరిసమాపన కాకుండా విఘటనకు;

(iv) రాజీ లేదాఏర్పాటులో భిన్నాభిప్రాయమును వ్యక్తపరచు ఎవరేని వ్యక్తి కొరకు ట్రిబ్యునలు ఆదేశించునట్టి సమయము లోపల మరియు అట్టి రీతిలో నిబంధన చేయుటకు; మరియు

(v) పునర్నిర్మాణము లేదా విలీనీకరణము పూర్తిగాను మరిము సమర్థవంతంగాను నిర్వహించుటకు భద్రతకై అవసరమైనట్టి ఆనుషంగిక, పారిణామిక మరియు అనుపూరక విషయములు:

అయితే, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములు, తన భాగస్వాముల లేదా ప్రజాహితములక భంగకరమైన రీతిలో నిర్వహించబడలేదని రిజిస్ట్రారు నుండి ట్రిబ్యునలుకు నివేదిక అందిననేతప్ప, ఏదేని ఇతర పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా పరిమితదాయిత్వ భాగస్వామ్యములతో పరిసమాపన మొనర్చబడు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము విలీనీకరణము కొరకైన ప్రతిపాదిత పథకము నిమిత్తము లేదా దానికి సంబంధించి ట్రిబ్యునలు ఎట్టి రాజీ లేదా ఏర్పాటు కొరకైన ఉత్తర్వును మంజూరు చేయురాదు:

అంతేకాక, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యవహారములు దాని భాగస్వాముల లేదా ప్రజాహితములకు భంగకరముగా నిర్వహించబడలేదని ట్రిబ్యునలుకు నివేదించబడినపుడు సదరు, పరిమిత దాయిత్వ భాగస్వామ్య పుస్తకములు లేదా పత్రములను పరిశీలన చేసిన మీదట, అధికారిక పరిసమాపకుడు నివేదించిననే తప్ప, ట్రిబ్యునలు ఖండము (iii) క్రింద ఏదేని బదిలీ చేయు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క విఘటన కొరకు ఎట్టి ఉత్తర్వును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తర్వు ఏదేని ఆస్తి లేదా దాయిత్వముల బదిలీని నిబంధిస్తున్నట్లయితే, ఆ ఉత్తర్వు మూలంగా ఆ దాయిత్వములు బదిలీని పొందే పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు (బదిలీ అయి, అవి దాని యొక్క దాయిత్వములుగా అగును మరియు) ఆస్తి బదిలీ చేయబడి మరియు అందు నిహితముకావలెను. మరియు ఏదేని ఆస్తి విషయములో దానిపై అభియోగాలు చేయరాదని ఉత్తర్వు ఆదేశించినట్లయితే రాజీ లేదా ఏర్పాటు వల్ల ప్రభావాన్ని కలిగి ఉండుటను కోల్పోవును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తర్వు చేయబడిన తరువాత ముప్పది దినముల లోపల, ఉత్తర్వు చేయబడిన ప్రతి పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు సంబంధించి, రిజిస్ట్రీకరణ కొరకు సదరు ఉత్తర్వు యొక్క ధ్రువీకృత ప్రతినొక దానిని రిజిస్ట్రారుకు దాఖలు చేయవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలను పాటించుటలో వ్యతిక్రమణ జరిగిన యెడల పరిమిత దాయిత్వ భాగస్వామ్యము, దాని ప్రతియొక పదాభిదానము చేయబడిన భాగస్వామి ఏబది వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

<u>విశదీకరణ:-</u> ఈ పరిచ్ఛేదములో "ఆస్తి" అనుదానిలో ఆస్తి, హక్కులు మరియు అన్ని విధములైన అధికారములు చేరి ఉంటాయి; మరియు "దాయిత్వములు" అనుదానిలో అన్ని రకాలైన కర్తవ్యములు చేరి ఉంటాయి;

## అధ్యాయము - 13
## పరిసమాపనము మరియు విఘటన.

పరిసమాపనము మరియు విఘటన.

63. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పరిసమాపనము స్వచ్ఛందముగా లేదా ట్రిబ్యునలు ద్వారా జరుగవలెను. అట్లు పరిసమాపనము జరిగిన మీదట సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము విఘటన మొనర్చబడును.

పరిమిత దాయిత్వ భాగ స్వామ్యము ట్రిబ్యునలుచే పరిసమాపనమొనర్చ బడుటకు పరిస్థితులు.

64. ట్రిబ్యునలుచే ఈ క్రింది పరిస్థితులలో పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పరిసమాపన మొనర్చబడవచ్చును,-

(ఎ) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ట్రిబ్యునలు ద్వారా పరిసమాపన చెంద వలెనని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నిర్ణయించుకొనిన యెడల;

(బి) ఆరు నెలలకు మించిన కాలావధిపాటు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాముల సంఖ్య రెండుకంటే తక్కువగా ఉన్న యెడల;

(సి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము తన ఋణములను చెల్లించలేని స్థితిలో ఉన్న యెడల;

(డి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము భారతదేశ సార్వభౌమత మరియు అఖండతకు, రాజ్యము యొక్క భద్రతకు లేదా ప్రజాశాంతికి భంగకరముగా వ్యవహరించిన యెడల;

(ఇ) ఏవేని ఐదు వరుస ఆర్థిక సంవత్సరాలపాటు లెక్కల మరియు ఆర్థిక పరపతి వివరణ లేదా వార్షిక రిటర్నును రిజిస్ట్రారుకు దాఖలు చేయుటలో పరిమిత దాయిత్వ భాగస్వామ్యము వ్యతిక్రమణకు పాల్పడిన యెడల; లేదా

(ఎఫ్) పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును పరిసమాపనమొనర్చుట న్యాయ మరియు సమంజసమని ట్రిబ్యునలు అభిప్రాయపడిన యెడల.

పరిసమాపన మరియు విఘటన కొరకు నియమములు.

65. పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల పరిసమాపన మరియు విఘటనకు సంబంధించిన నిబంధనల కొరకు కేంద్ర ప్రభుత్వము నియమములు చేయవచ్చును.

## అధ్యాయము - 14

## వివిధములు.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యముతో భాగస్వామి యొక్క వ్యాపార లావాదేవీలు.

66. భాగస్వామి పరిమిత దాయిత్వ భాగస్వామ్యములో డబ్బును అప్పుగా ఇచ్చి మరియు ఇతర వ్యాపార లావాదేవీలు జరుపవచ్చును మరియు ఋణము మరియు ఇతర లావాదేవీల విషయంలో భాగస్వామి కానట్టి ఇతర వ్యక్తికి ఉన్న అవే హక్కులు మరియు బాధ్యతలనే ఆతను కలిగి ఉండును.

కంపెనీల చట్టపు నిబంధనల వర్తింపు.

67.(1) కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజ పత్రములో అధిసూచన ద్వారా అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి కంపెనీల చట్టము, 1956 యొక్క ఏవేని నిబంధనలు,-

1956లోని 1వది

(ఎ) ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు వర్తించవలెనని; లేదా

(బి) అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి మినహాయింపు, మార్పులు మరియు అనుకూలానుసరణముగా ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యముకు వర్తించవలెనని ఆదేశించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేయుటకు ప్రతిపాదించిన ప్రతి అధిసూచన ముసాయిదా ఒక దానిని ముసాయిదా రూపంలో పార్లమెంటు అధివేశనములో ఉన్నయెడల దాని ఉభయ సభల సమక్షములో మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని, వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరి ఉండవచ్చును. పైన చెప్పినట్టి అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము అధిసూచన జారీచేయరాదని ఉభయసదనములు అంగీకరించిన యెడల లేదా అధిసూచనలో ఏవేని మార్పులు చేయుటకు ఉభయసదనములు అంగీకరించిన యెడల, అధిసూచన జారీ చేయబడరాదు లేదా సందర్భానుసారము ఉభయసదనములు అంగీకరించినట్టి మార్పులతో మాత్రమే జారీ చేయబడవలెను.

ఎలక్ట్రానిక్ ప్రరూపంలో దస్తావేజులు దాఖలు చేయుట.

68.(1) ఈ చట్టము క్రింద దాఖలు చేయబడు, రికార్డు చేయబడు లేదా రిజిస్టరు చేయబడు ఏదేని దస్తావేజును, విహితపరచబడునట్టి రీతిలోను మరియు అట్టి నిబంధనలకు అధ్యధీనమై దాఖలు చేయవచ్చును, రికార్డు చేయవచ్చును లేదా రిజిస్టరు చేయవచ్చును.

2000లోని 21వది.

(2) సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టము, 2000 ననుసరించి రిజిస్ట్రారుకు ఎలక్ట్రానిక్ ప్రరూపములో దాఖలు చేసిన లేదా సమర్పించిన ఏదేని దస్తావేజుపై రిజిస్ట్రారు సంతకము చేసిన ప్రతిగా లేదా డిజిటల్ సంతకముతో ఉదాహృతిగా ధ్రువీకరించబడి, రిజిస్ట్రారుచే సరఫరా లేదా జారీచేయబడిన దస్తావేజు ప్రతిని లేదా ఉదాహృతిని అసలు దస్తావేజుతో సమానమైన చెల్లుబాటుకలదానిగా ఏవేని ప్రొసీడింగులలో సాక్ష్యంగా స్వీకార్యయోగ్యమగును.

(3) రిజిస్ట్రారుకు దాఖలు చేయబడిన లేదా సమర్పించబడిన ఏదేని దస్తావేజు యొక్క వాస్తవ ఉదాహృతిగా డిజిటలు సంతకము ద్వారా రిజిస్ట్రారుచే ధృవీకరించబడి, రిజిస్ట్రారు సరఫరా చేసిన ఏదేని సమాచారము ఏవేని ప్రొసీడింగులలో సాక్ష్యంగా స్వీకార్య యోగ్యమగును మరియు తద్విరుద్ధమైన సాక్ష్యంగా ప్రవేశపెట్టబడిననే తప్ప దానిని అట్టి దస్తావేజు యొక్క వాస్తవ ఉదాహృతిగా పురోభావన చేయబడవలెను.

అదనపు ఫీజు చెల్లింపు.

69. ఈ చట్టము క్రింద రిజిస్ట్రారుకు దాఖలు చేయబడు ఏదేని దస్తావేజు లేదా రిటర్ను, అందు నిబంధించబడిన సమయము లోపల దాఖలు లేదా రిజిస్టరు చేయని యెడల, అది దాఖలు లేదా రిజిస్టరు చేయబడవలసి ఉండునట్టి తేదీ తరువాత మూడు వందల

దినముల కాలావధి వరకు అట్టి దస్తావేజు లేదా రిటర్ను దాఖలు చేయుటకు చెల్లించ వలసి ఉండునట్టి ఏదేని ఫీజుకు అదనముగా ఆలస్యము అయిన ప్రతి దినమునకు ఒక వంద రూపాయల అదనపు ఫీజు చెల్లింపుతో ఆ దస్తావేజు లేదా రిటర్ను దాఖలు చేయవచ్చును:

అయితే, ఈ చట్టము క్రింద ఏదేని ఇతర చర్య లేదా దాయిత్వమునకు భంగము వాటిల్లకుండా ఈ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన ఫీజును మరియు అదనపు ఫీజును చెల్లించిన మీదట, మూడు వందల దినముల కాలావధి తరువాత కూడా అట్టి దస్తావేజు లేదా రిటర్ను దాఖలు చేయవచ్చును.

హెచ్చింపు శిక్ష.

70. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లేదా ఎవరేని భాగస్వామి లేదా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క పదాభిదానము చేయబడిన భాగస్వామి ఏదేని అపరాధము చేసిన సందర్భములో కారావాసముతో శిక్షించబడదగి ఉండును, కాగా రెండవ లేదా దరిమిలా జరిగిన అపరాధముల విషయములో కేవలము కారావాసము లేదా కారావాసముతోపాటు జరిమానా కూడా జోడించబడినట్టి అపరాధమునకు, ఆ అపరాధమునకు సాధారణంగా విధించే జరిమానాకు రెట్టింపు మొత్తము ఉండేవిధంగా విధించడం జరుగుతుంది.

ఇతర శాసనముల వర్తింపునకు అడ్డంకి కారాదు.

71. ఈ చట్టపు నిబంధనలు, ప్రస్తుతము అమలునందున్న ఏవేని ఇతర శాసనముల నిబంధనలకు అదనముగా ఉండునేగాని వాటిని న్యూనపరచునవిగా ఉండరాదు.

ట్రిబ్యునలు మరియు అప్పిలేటు ట్రిబ్యునలు అధికారితా పరిధి.

72.(1) ట్రిబ్యునలు, ఈ చట్టము లేదా ప్రస్తుతము అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద మరియు దానిద్వారా ఒసగబడినట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి కృత్యములను నిర్వర్తించవలెను.

(2) ట్రిబ్యునలు ఉత్తర్వు ద్వారా లేదా నిర్ణయము ద్వారా వ్యథితుడైన ఎవరేని వ్యక్తి అప్పిలేటు ట్రిబ్యునలుకు అప్పీలు చేసుకొనవచ్చును. అట్టి అప్పీలు విషయములో కంపెనీల చట్టము, 1956 యొక్క 10-ఎఫ్ క్యూ, 10 ఎఫ్ జెడ్ ఏ, 10 జీ, 10జీడీ, 10జీఈ మరియు 10 జీఎఫ్ పరిచ్ఛేదములు వర్తించవలెను.

1956లోని 1వది.

ట్రిబ్యునలు జారీ చేసిన ఏదేని ఉత్తర్వును పాటించనందుకు పెనాల్టీ.

73. ఈ చట్టము యొక్క ఏదేని నిబంధన క్రింద ట్రిబ్యునలు జారీచేసిన ఏదేని ఉత్తర్వును పాటించుటలో విఫలుడైన ఎవరేని వ్యక్తి, ఆరుమాసముల వరకు విస్తరించగల కారావాసముతో శిక్షించబడదగి ఉండవలెను మరియు ఏబది వేల రూపాయలకు తక్కువ కాని జరిమానా విధింపునకు బాధ్యుడై ఉండవలెను.

సాధారణ పెనాల్టీలు.

74. ఈ చట్టము క్రింద అభివ్యక్తముగా ఎట్టి శిక్షను నిబంధించబడని ఏదేని అపరాధము నకు దోషస్థాపితుడైన ఎవరేని వ్యక్తి ఐదువేల రూపాయలకు తక్కువకాని అయితే ఐదు లక్షల రూపాయల వరకు విస్తరించగల జరిమానా విధింపునకు బాధ్యుడై ఉండవలెను మరియు అట్టి వ్యతిక్రమణ కొనసాగుతున్న సందర్భములో అది జరిగిన మొదటి రోజు తరువాత ప్రతి రోజుకు యాబది రూపాయల వరకు ఉండగల అదనపు జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

అమలులోలేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును రిజిస్టరు నుండి తొలగించేందుకు రిజిస్ట్రారుకు అధికారము.

75. ఈ చట్టపు నిబంధనలను అనుసరించి తన వ్యాపార లావాదేవీలను లేదా తన కార్యకలాపాలను నిర్వహించడం లేదని నమ్ముటకు సబబైన కారణము గలదని రిజిస్ట్రారు విశ్వసించిన యెడల, రిజిస్ట్రారు, విహితపరచబడునట్టి రీతిలో సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పేరును పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల రిజిస్టరు నుండి తొలగించవచ్చును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పేరును తొలగించడానికి ముందు, రిజిస్ట్రారు, అట్టి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఆకర్షించుకొనుట కొరకు దానికి సరియైన అవకాశమును ఇవ్వవలెను.

పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల అపరాధములు.

76. ఈ చట్టము క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము అపరాధము చేసినట్లు ఈ క్రింది విధముగా నిరూపించబడిన యెడల-

(ఎ) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామి లేదా భాగస్వాముల యొక్క లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వాముల సమ్మతితో లేదా మౌనానుకూలతతో చేసినట్లు; లేదా

(బి) సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామి లేదా భాగస్వాముల యొక్క లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వాముల పక్షమున ఆరోపించదగిన ఏదేని నిర్లక్ష్యముతో జరిగినదని,

పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వామి లేదా భాగస్వాముల లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వాములతో పాటు సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము కూడా ఆ అపరాధము చేసిన దోషిగా భావించబడి మరియు దానికి విరుద్ధముగా చర్యలు తీసుకొనబడి మరియు తదనుసారంగా శిక్షించబడుటకు పాత్రుడగును.

న్యాయస్థానపు అధికారితా పరిధి.

77. తత్సమయమున అమలునందున్న ఏదేని చట్టములోని ఏదేని నిబంధనకు విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికిని, మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు లేదా సందర్భానుసారము మహానగర మేజిస్ట్రేటు ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమును విచారణ జరుపుటకు అధికారితా పరిధిని కలిగిఉందురు మరియు అపరాధము విషయములో శిక్షను విధించుటకు అధికారమును కలిగి ఉందురు.

అనుసూచీలను మార్పు చేయుటకు అధికారము.

78.(1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టమునకు గల ఏవేని అనుసూచీలలో గల ఏవేని నిబంధనలను అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా మార్పు చేయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచించబడిన ఏదేని మార్పు, చట్టములో శాసించబడినట్లుగానే ప్రభావము కలిగి ఉండవలెను మరియు అధిసూచన ఇతర విధముగా ఆదేశించిననే తప్ప అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి మార్పును దానిని చేసిన వెంటనే వీలైనంత త్వరగా పార్లమెంటు అధివేశనములో నున్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధి పాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. పైన చెప్పినట్టి అధివేశనమునకు లేదా వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయ సదనములు ఆ మార్పులో దిద్దుబాటు చేయుటకు అంగీకరించినచో లేదా ఆ మార్పుచేయ రాదని అంగీకరించినచో అటుపిమ్మట ఆ మార్పు దిద్దుబాటు చేయబడిన రూపములో ప్రభావము కలిగిఉండును, లేదా సందర్భానుసారముగా ఎట్టి ప్రభావము కలిగిఉండదు. అయినప్పటికిని అట్టి ఏదేని దిద్దుబాటు లేదా రద్దుగాని అంతకు పూర్వము, ఆ మార్పు క్రింద చేయబడిన దేని శాసన మాన్యతకైనను భంగము కలిగించదు.

నియమములు చేయుటకు అధికారము.

79.(1) కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టపు నిబంధనలు అమలుపరచుటకు నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండాను, అట్టి నియమములలో ఈ క్రింది అన్నీ లేక వాటిలో ఏవేని విషయముల కొరకు నియమములు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద పదాభిదానము చేయబడిన భాగస్వామి ఇవ్వవలసిన పూర్వ సమ్మతి యొక్క ప్రరూపము మరియు రీతి;

(బి) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు పదాభిదానము చేయబడిన భాగస్వామిగా పనిచేయుటకు అంగీకరించు ప్రతి వ్యక్తి సమకూర్చదగు వివరముల ప్రరూపము మరియు రీతి;

(సి) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద పదాభిదానము చేయబడిన భాగస్వామి అగుటకు ఒక వ్యక్తి యొక్క పాత్రతకు సంబంధించిన షరతులు మరియు ఆవశ్యకతలు;

(డి) 11వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి) క్రింద నిగమన దస్తావేజు దాఖలు చేయు రీతి మరియు అందుకు చెల్లించదగు రుసుముల చెల్లింపు పద్ధతి;

(ఇ) 11వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి) క్రింద దాఖలు చేయదగు వివరణ యొక్క ప్రరూపము;

(ఎఫ్) 11వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (ఎ) క్రింద నిగమన దస్తావేజు యొక్క ప్రరూపము;

(జి) 11వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (జి) క్రింద ప్రతిపాదిత పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు సంబంధించిన నిగమన దస్తావేజులో పొందుపరచవలసి ఉండునట్టి సమాచారము;

(హెచ్) పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు లేదా భాగస్వామికి లేదా పదాభిదానము చేయబడిన భాగస్వామికి దస్తావేజులు అందజేయు రీతి మరియు 13వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2) క్రింద పరిమితదాయిత్వ భాగస్వామ్యముచే ప్రఖ్యానము చేయవలసి ఉండునట్టి ఏదేని ఇతర చిరునామా ప్రరూపము మరియు రీతి;

(ఐ) రిజిస్ట్రారుకు ఇవ్వదగు నోటీసు ప్రరూపము మరియు రీతి, మరియు 13వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3) క్రింద రిజిస్ట్రీకృత కార్యాలయ మార్పు విషయములో షరతులు;

(జె) 16వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్ట్రారుకు చేయు దరఖాస్తు ప్రరూపము మరియు రీతి మరియు చెల్లించదగు రుసుము మొత్తము;

(కె) 16వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2) క్రింద రిజిస్ట్రారు పేర్లను ప్రత్యేకించి ఉంచదగు రీతి;

(ఎల్) 18వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒక ప్రతిపత్తిచే దరఖాస్తు చేయదగు రీతి;

(ఎమ్) 19వ పరిచ్ఛేదము క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క పేరు మార్పు నోటీసు యొక్క ప్రరూపము మరియు రీతి మరియు చెల్లించవలసిన రుసుము మొత్తము;

(ఎన్) 23వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2) క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కరారు యొక్క ప్రరూపము మరియు రీతి మరియు అందులో చేయబడిన మార్పులు మరియు చెల్లించవలసిన రుసుము మొత్తము;

(ఓ) 25వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండములు (ఎ), (బి) మరియు (సి)ల క్రింద నోటీసు ప్రరూపము, చెల్లించవలసిన రుసుము మొత్తము మరియు వివరణను అధిప్రమాణీకరించు రీతి;

(పి) 32వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2) క్రింద భాగస్వామి యొక్క అంశదాయము యొక్క ద్రవ్యసంబంధ విలువను లెక్కించి మరియు దానిని వెల్లడించు రీతి;

(క్యూ) 34వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఖాతా పుస్తకములు మరియు వాటి నిర్వాహణ కాలావధి;

(ఆర్) 34వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2) క్రింది లెక్కల మరియు ఆర్థిక పరపతి వివరణ ప్రరూపము;

(ఎస్) 34వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3) క్రింద లెక్కల మరియు ఆర్థిక పరపతి వివరణ ప్రరూపము, రీతి, రుసుము మరియు దాఖలు చేయు సమయము;

(టి) 34వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (4) క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క లెక్కల ఆడిటు;

(యు) 35వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద వార్షిక రిటర్ను ప్రరూపము మరియు రీతి మరియు చెల్లించవలసిన రుసుము;

(వి) 36వ పరిచ్ఛేదము క్రింద నిగమన దస్తావేజు తనిఖీ కొరకు చెల్లించవలసిన రుసుము ప్రరూపము మరియు దాని మొత్తము, భాగస్వాముల పేర్లు మరియు వాటిలో చేయబడిన మార్పులు, లెక్కల మరియు ఆర్థిక పరపతి వివరణ మరియు వార్షిక రిటర్ను;

(డబ్ల్యు) రిజిస్ట్రారు, 40వ పరిచ్ఛేదము క్రింద ఏదేని ప్రరూపములో ఉన్న దస్తావేజులను వినాశనమొనర్చుట;

(ఎక్స్) 43వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (ఎ) క్రింద సెక్యూరిటీ రూపంలో అవసరమైన మొత్తము;

(వై) 44వ పరిచ్ఛేదము క్రింద ఇవ్వవలసి యున్నట్టి సెక్యూరిటీ మొత్తము;

(జెడ్) 49వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (బి)క్రింద నకలు ప్రతిని సమకూర్చుటకు చెల్లించవలసిన రుసుము;

(జెడ్ ఎ) 54వ పరిచ్ఛేదము క్రింద ఇన్ స్పెక్టరు నివేదికను అధిప్రమాణీకరించు రీతి;

(జెడ్ బి) 58వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)కి గల వినాయింపు క్రింద పరివర్తన గురించిన వివరముల ప్రరూపము మరియు రీతి;

(జెడ్ సి) 59వ పరిచ్ఛేదము క్రింద భారతదేశం లోపల విదేశీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యములచే వ్యాపారమును స్థాపించు ప్రదేశము మరియు వ్యాపారాన్ని కొనసాగించుటకు క్రమబద్ధీకరణ యంత్రాంగము మరియు సంరచనకు సంబంధించి;

(జెడ్ డి) 60వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సమావేశమునకు పిలుచుట, సమావేశపరచుట మరియు నిర్వహించుటకైన రీతి;

(జెడ్ ఇ) 65వ పరిచ్ఛేదము క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యముల పరిసమాపనము మరియు విఘటనకు సంబంధించి;

(జెడ్ ఎఫ్) 68వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా దస్తావేజును దాఖలు చేయు రీతి మరియు అందుకు సంబంధించిన షరతులు;

(జెడ్ జి) 75వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరు నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పేర్లను తొలగించు రీతి;

(జెడ్ హెచ్) 2వ అనుసూచి యొక్క 4వ పేరాగ్రాఫులోని ఉప పేరా గ్రాఫు (ఎ) క్రింద వివరములను కలిగి ఉన్న వివరణ ప్రరూపము మరియు రీతి మరియు చెల్లించవలసియున్న రుసుము మొత్తము;

(జెడ్ ఐ) 2వ అనుసూచి యొక్క 5వ పేరాగ్రాఫుకు గల వినాయింపు క్రింద పరివర్తన గురించిన వివరముల ప్రరూపము మరియు రీతి;

(జెడ్ జె) 3వ అనుసూచి యొక్క 3వ పేరాగ్రాఫులోని ఉప పేరాగ్రాఫు (ఎ) క్రింద వివరణ ప్రరూపము, మరియు రీతి మరియు చెల్లించవలసిన రుసుము మొత్తము;

(జెడ్ కె) 3వ అనుసూచి యొక్క 4వ పేరాగ్రాఫుకు గల వినాయింపు క్రింద పరివర్తన గురించిన వివరముల ప్రరూపము మరియు రీతి;

(జెడ్ ఎల్) 4వ అనుసూచి యొక్క 4వ పేరాగ్రాఫులోని ఉప పేరాగ్రాఫు (ఎ) క్రింద వివరణ ప్రరూపము మరియు రీతి మరియు చెల్లించవలసిన రుసుము మొత్తము;

(జెడ్ ఎమ్) 4వ అనుసూచి యొక్క 5వ పేరాగ్రాఫుకు గల వినాయింపు నిబంధన క్రింద పరివర్తన గురించిన వివరముల ప్రరూపము మరియు రీతి.

(3) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే వీలైనంత త్వరగా పార్లమెంటు అధివేశనములో నున్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి, ఒకే అధివేశనములోగాని, వరుసగావచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనము లలోగాని చేరియుండవచ్చును. పైన చెప్పినట్టి అధివేశనమునకు లేదా వరుసగావచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయసదన ములు ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు అంగీకరించినచో లేక ఉభయసదనములు ఆ నియమమును చేయరాదని అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ఎట్టి ప్రభావమును కలిగిఉండదు; అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పు లేక రద్దు అంతకు పూర్వము, ఆ నియమము క్రింద చేసి ఉండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

చిక్కులు తొలగించు అధికారము.

80.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఉత్పన్నమయ్యే ఏదేని చిక్కును తొలగించుటకు కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా తాను అవసరమని భావించునట్టియు, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద ఈ చట్టము ప్రారంభమైన రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత అట్టి ఉత్తర్వు ఏదియు చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వు, అది చేయబడిన వెను వెంటనే పార్లమెంటు ఉభయ సభల సమక్షమున ఉంచవలెను.

సంధికాలిక నిబంధనలు.
1956లోని 1వ చట్టము.

81. కంపెనీల చట్టము, 1956 యొక్క నిబంధనల క్రింద ట్రిబ్యునలు మరియు అప్పిలేటు ట్రిబ్యునలు ఏర్పాటు చేయబడునంత వరకు, ఈ క్రింది మార్పులకు అధ్యధీనమై ఈ చట్టపు నిబంధనలు ప్రభావము కలిగి ఉండవలెను, అవేవనగా:-

(ఎ) 41వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లోను, 43వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ఎ)లోను మరియు 44వ పరిచ్ఛేదములోను వచ్చే "ట్రిబ్యునలు" అను పదమునకు బదులుగా "కంపెనీ న్యాయ మండలి" అను పదములను ఉంచవలెను;

(బి) 51వ పరిచ్ఛేదములోను మరియు 60 నుండి 64 వరకు గల పరిచ్ఛేదము లలోను వచ్చే "ట్రిబ్యునలు" పదమునకు బదులుగా "ఉన్నత న్యాయస్థానము" అను పదములను ఉంచవలెను;

(సి) 72వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2)లో వచ్చే "అప్పిలేటు ట్రిబ్యునలు" అను పదములకు బదులుగా "ఉన్నత న్యాయస్థానము" అను పదములను ఉంచవలెను.

## మొదటి అనుసూచి

[23 (4) పరిచ్ఛేదమును చూడుము]

భాగస్వాముల మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు దాని భాగస్వాముల పరస్పర హక్కులు మరియు కర్తవ్యములకు సంబంధించిన విషయముల గురించి ఎట్టి కరారు లేనపుడు అట్టి విషయములపై వర్తించదగు నిబంధనలు.

1. ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్య కరారు యొక్క నిబంధనలకు అధ్యదీనమై భాగస్వాముల పరస్పర హక్కులు మరియు కర్తవ్యములు మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము మరియు దాని యొక్క భాగస్వాముల మధ్య పరస్పర హక్కులు మరియు కర్తవ్యములను లేదా ఏదేని విషయములో అట్టి కరారు ఏదియు లేని యెడల మొదటి అనుసూచిలోని నిబంధనల ద్వారా నిర్ణయించడం జరుగుతుంది.

2. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క మూలధనము, లాభములు మరియు నష్టములలో దాని భాగస్వాములందరు సమాన వాటాకు హక్కు కలిగి ఉందురు.

3.(ఎ) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క సాధారణ మరియు సక్రమమైన వ్యాపార నిర్వహణలోను; లేదా

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము వ్యాపారాన్ని లేదా ఆస్తిని సంరక్షించేందుకు అవసరమైన వాటిని చేయుటలోను మరియు వాటి గురించి

ప్రతి భాగస్వామి చేసిన చెల్లింపులు మరియు భరించిన వ్యక్తిగత దాయిత్వములకు సంబంధించి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము అతనికి నష్టపూర్తి చేయవలెను.

4. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యాపార నిర్వహణలో తన మోసము వలన సంభవించిన ఏదేని నష్టాన్ని ప్రతి భాగస్వామియు సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము నకు నష్టపూర్తి చేయవలెను.

5. పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క యాజమాన్యంలో ప్రతిభాగస్వామియు పాలుపంచుకొనవలెను.

6. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వ్యాపారం లేదా యాజమాన్యంలో పనిచేసినందులకు ఏ భాగస్వామియు ప్రతిఫలమును పొందుటకు హక్కు కలిగి ఉండడు.

7. ప్రస్తుతం ఉన్న భాగస్వాములందరి సమ్మతి లేకుండా ఏ వ్యక్తిని భాగస్వామిగా చేర్చుకోరాదు.

8. పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు సంబంధించిన ఏదేని విషయము లేదా సమస్యను మెజారిటీ భాగస్వాములు పాస్ చేసిన తీర్మానము ద్వారా నిర్ణయించవలసి ఉండును. అందునిమిత్తము ప్రతి భాగస్వామి ఒక ఓటును కలిగి ఉండటం జరుగుతుంది. అయినప్పటికిని సదరు భాగస్వామ్యము యొక్క భాగస్వాములందరి సమ్మతి లేకుండా దాని వ్యాపార లావాదేవీల స్వభావంలో ఎటువంటి మార్పు చేయరాదు.

9. ప్రతి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము తాను తీసుకొన్న నిర్ణయాలను, సంగ్రహ వివరణలో ముప్పది దినముల లోపల అట్టి నిర్ణయాలు రికార్డు చేయబడవలెను మరియు సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్ట్రీకృత కార్యాలయము వద్ద నమోదు చేసి మరియు నిర్వహించవలెను.

10. ప్రతి భాగస్వామి, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ప్రభావితం కాగల అన్ని విషయముల వాస్తవ లెక్కలను మరియు పూర్తి సమాచారాన్ని ఎవరేని భాగస్వామికి లేదా ఆతని శాసనిక ప్రతినిధులకు అందజేయవలెను.

11. పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క సమ్మతి లేకుండా, అదే స్వభావం గల మరియు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు పోటీగా ఏదేని వ్యాపారాన్ని ఒక భాగస్వామి కొనసాగించిన యెడల, ఆ వ్యాపారంలో ఆతను ఆర్జించిన లాభాలన్నింటిని సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు లెక్క చెప్పి మరియు చెల్లింపు చేయవలసి ఉండును.

12. పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క సమ్మతి లేకుండా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు సంబంధించిన ఏవేని లావాదేవీల నుండి ఆర్జించిన లేదా సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క ఆస్తి, పేరు ఉపయోగించడం ద్వారా లేదా దానికి సంబందించిన ఏదేని వ్యాపారం ద్వారా ఆర్జించిన లాభాన్ని సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు ప్రతి భాగస్వామి లెక్క చెప్పవలసి ఉండును.

13. భాగస్వాముల మధ్య అభివ్యక్తము చేయు కరారు ద్వారా ఒసగబడిన అధికారము ఉండిననే తప్ప, ఎంతమంది మెజారిటీ భాగస్వాములైనను ఏ భాగస్వామిని భాగస్వామ్యము నుండి బహిష్కరించలేరు.

14. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క కరారు ద్వారా భాగస్వాముల మధ్య ఉత్పన్నమయ్యే అన్ని వివాదాలు సదరు కరారు నిబంధనల ద్వారా పరిష్కరించబడని యెడల వాటిని మధ్యవర్తిత్వ మరియు సంధాయక చట్టము, 1996 నిబంధనలననుసరించి మధ్యవర్తిత్వము కొరకు నిర్దేశించవలసి ఉండును.

1996లోని 26వది.

## రెండవ అనుసూచి
[55వ పరిచ్ఛేదమును చూడుము]

### ఒక ఫర్మ్ నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

అర్థాన్వయం
1932లోని 9వ చట్టము

1. ఈ అనుసూచిలో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

(ఎ) "ఫర్మ్" అనగా భారతీయ భాగస్వామ్య చట్టము, 1932 యొక్క 4వ పరిచ్ఛేదములో నిర్వచించబడిన ఫర్మ్ అని అర్థము;

(బి) ఒక ఫర్మ్ పరిమితదాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తనకు సంబంధించి "పరివర్తన" అనగా ఆస్తి అంతరణ, ఆస్తులు, హితములు, హక్కులు, విశేషాధికారములు, దాయిత్వములు, బాధ్యతలు, మరియు ఈ అనుసూచిననుసరించి పరిమితదాయిత్వ భాగస్వామ్యములోని ఫర్మ్ యొక్క అధీన బద్ధత అని అర్థము;

ఫర్మ్ నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

2.(1) ఈ అనుసూచిలో పరివర్తన కొరకు పొందుపరచబడిన ఆవశ్యకతలను పాటిస్తూ ఒక ఫర్మ్, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చెందవచ్చును.

(2) అట్టి పరివర్తన జరిగిన మీదట, ఫర్మ్ యొక్క భాగస్వాములు వారికి వర్తించదగు ఈ అనుసూచి యొక్క నిబంధనలకు బద్ధులై ఉండవలెను.

పరివర్తననకు పాత్రత.

3. పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు మరి ఇతరు లెవ్వరు కాకుండా పరివర్తన చెందిన, చేరియున్న ఫర్మ్‌యొక్క అందరు భాగస్వాములతో కూడియున్న ఫర్మ్ మాత్రమే, ఈ అనుసూచిని అనుసరించి ఒక ఫర్మ్ పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చెందడానికి దరఖాస్తు చేయవచ్చును.

దాఖలు చేయవలసిన వివరణలు.

4. రిజిస్ట్రారుకు ఈ క్రింద పేర్కొనినవి దాఖలు చేయుట ద్వారా ఒక ఫర్మ్ పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చెందడానికి దరఖాస్తు చేయవచ్చును,-

(ఎ) కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రరూపము మరియు రీతిలో దాని వాటాదారులందరిచే ఈ క్రింది వివరములతో కూడిన వివరణను అట్టి రుసుముతో కలిపి సమర్పించవలెను, అవేవనగా:-

(i) ఫర్మ్ యొక్క పేరు, వర్తించునట్లయితే దాని రిజిస్ట్రీకరణ సంఖ్య; మరియు

1932లోని 9వది.

(ii) భారతీయ భాగస్వామ్య చట్టము, 1932 లేదా వర్తించదగు ఏదేని ఇతర శాసనము క్రింద ఫర్మ్ రిజిస్టరు చేయబడిన తేదీ; మరియు

(బి) నిగమన దస్తావేజు మరియు 11వ పరిచ్ఛేదములో నిర్దేశించిన వివరణ.

పరివర్తన యొక్క రిజిస్ట్రీకరణ.

5. 4వ పేరాగ్రాఫులో నిర్దేశించబడిన దస్తావేజులు స్వీకరించిన మీదట, రిజిస్ట్రారు ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, దస్తావేజులను రిజిస్టరు చేసి, తాను నిర్ధారించునట్టి ప్రరూపములో రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును జారీచేయవలసి ఉండును. అందులో నిర్దిష్ట పరచిన తేదీన మరియు అప్పటి నుండి ఈ చట్టము క్రింద సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము రిజిస్టరు చేయబడినట్లు ఆ ధ్రువపత్రములో పేర్కొనడం జరుగుతుంది:

అయితే, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఆ పరివర్తనకు సంబంధించి మరియు సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వివరములను కేంద్ర ప్రభుత్వము విహిత పరచునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను, భారత భాగస్వామ్య చట్టము, 1932 యొక్క నిబంధనల క్రింద, రిజిస్ట్రీకరణ తేదీ నుండి పదునైదు దినముల లోపల అది రిజిస్టరు చేయబడిన సంబంధిత ఫర్ముల రిజిస్ట్రారుకు తెలియజేయవలసి ఉండును.

1932లోని 9వ చట్టము

రిజిస్టరు చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించ వచ్చును.

6.(1) ఈ చట్టపు నిబంధనల క్రింద సమర్పించబడిన వివరములు లేదా ఇతర సమాచారముతో రిజిస్ట్రారు సంతృప్తి చెందని యెడల, ఈ అనుసూచిలో ఉన్నదేదియు ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును రిజిస్ట్రారు, రిజిస్టరు చేయవలసి ఉండునని అన్వయించ బడనవసరము లేదు:

అయితే, రిజిస్ట్రేషను చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించిన సందర్భములో ట్రిబ్యునలు సమక్షమున అప్పీలు చేయవచ్చును.

(2) రిజిస్ట్రారు ఏదేని ప్రత్యేకమైన సందర్భములో 4వ పేరాగ్రాఫులో నిర్దేశించిన దస్తావేజులను, తాను ఉచితమని భావించునట్టి రీతిలో సత్యాపనచేయుటకై కోరవచ్చును.

రిజిస్ట్రీకరణ యొక్క ప్రభావము.

7. 5వ పేరాగ్రాఫు క్రింద జారీచేయబడిన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములో నిర్దిష్టపరచిన రిజిస్ట్రీకరణ తేదీన మరియు అప్పటి నుండి,-

(ఎ) ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడినట్టి రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములో నిర్దిష్టపరచిన పేరుతో ఒక పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఉండవలెను;

(బి) ఫర్ములో నిహితమైన అన్ని సాకార (చర మరియు స్థిర) ఆస్తితోపాటు నిరాకార ఆస్తి, ఫర్ముకు సంబంధించిన అన్ని ఆస్తులు, హితములు, హక్కులు, విశేషాధికారములు, దాయిత్వములు, బాధ్యతలు మరియు ఫర్ము యొక్క పూర్తి అధీనబద్ధత పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు బదిలీ చేయబడి తదుపరి పూచీ, చర్య లేదా కార్యము లేకుండానే అందు నిహితము కావలెను; మరియు

(సి) ఫర్ము విఘటనము చేయబడి, లోగడ అది భారత భాగస్వామ్య చట్టము, 1932 క్రింద రిజిస్టరు అయి ఉండిన యెడల, సదరు చట్టము క్రింద నిర్వహించబడే రికార్డుల నుండి దానిని తొలగించవలెను.

1932లోని 9వ చట్టము

ఆస్తికి సంబంధించి రిజిస్ట్రీకరణ.

8. 7వ పేరా(గ్రాఫు యొక్క ఉప పేరా(గ్రాఫు (బి)కి వర్తించు ఏదేని ఆస్తి, ఏదేని ప్రాధికార సంస్థతో రిజిస్టరైన యెడల, రిజిస్ట్రీకరణ జరిగిన తేదీ తరువాత సాధ్యమైనంత వెంటనే, పరివర్తన సంబంధించిన ప్రాధికార సంస్థ మరియు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క వివరములను సదరు ప్రాధికార సంస్థ నిర్దిష్టపరచునట్టి మాధ్యమము మరియు ప్రరూపములోను అధిసూచించుటకు తత్సంబంధితమైన ప్రాధికార సంస్థ కోరునట్టి అన్ని అవసరమైన చర్యలను తీసుకొనవలెను.

పెండింగులో ఉన్న ప్రొసీడింగులు.

9. రిజిస్ట్రీకరణ తేదీ నాటికి ఏదేని న్యాయస్థానము లేదా ట్రిబ్యునలు లేదా ఏదేని ప్రాధికార సంస్థ సమక్షమున ఫర్మ్ ద్వారా లేదా దానిపైన ఉన్న అన్ని ప్రొసీడింగులు, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ద్వారా లేదా దానిపై కొనసాగించబడవచ్చును, పూర్తి చేయబడ వచ్చును మరియు అమలు చేయబడవచ్చును.

దోష స్థాపన, న్యాయిక నిర్ణయము ఉత్తర్వు లేదా తీర్పు కొనసాగింపు.

10. ఫర్మ్‌కు అనుకూలంగా లేక వ్యతిరేకముగా ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునలు లేదా ఇతర ప్రాధికార సంస్థ యొక్క దోషస్థాపన, న్యాయిక నిర్ణయము, ఉత్తర్వు లేదా తీర్పు పరిమితదాయిత్వ భాగస్వామ్యము ద్వారా లేదా దానికి వ్యతిరేకముగా అమలుపరచబడ వచ్చును.

ప్రస్తుతమున్న కరారులు.

11. రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము ఫర్మ్ కక్షిదారుగా ఉన్న ప్రతి కరారు, అందలి హక్కులు మరియు దాయిత్వము అప్పగించబడినట్టి స్వభావము కలిగినవి అయినను లేదా కాకున్నను, ఆ తేదీ నుండి -

(ఎ) ఫర్మ్‌కు బదులుగా అట్టి కరారుకు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కక్షిదారుగా ఉన్నట్లుగానే; మరియు

(బి) ఫర్మ్‌కు ఏదేని చేయబడు పనికి బదులుగా ఏదేని నిర్దేశము కొరకు రిజిస్ట్రీకరణ తేదీన మరియు అటు తరువాత పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు చేయబడిన నిర్దేశముగానే,

అమలు కలిగి ఉండవలెను.

ప్రస్తుతమున్న కాంట్రాక్టులు. మొదలగునవి.

12. ఫర్మ్‌కు సంబంధించి లేదా ఫర్మ్ కక్షిదారుగా ఉన్నపుడు రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అస్తిత్వములో ఉన్న అన్ని దస్తావేజులు, కాంట్రాక్టులు, పథకములు, బాండ్లు, కరారులు, దరఖాస్తులు, పరకామ్య పత్రములు మరియు ఏర్పాటులు ఆ తేదీన మరియు అప్పటి నుండి అవి పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు చెంది, అమలులోఉన్న వాటివలెనే కొనసాగవలెను మరియు ఫర్మ్‌కు బదులుగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పేరు వాటిలో ఉన్నట్లు లేదా అది అందు కక్షిదారుగా ఉన్నట్లుగానే దాని ద్వారా లేక దానిపై అమలు చేయబడదగి ఉండును.

ఉపాధి కొనసాగింపు.

13. 11వ పేరా(గ్రాఫు) లేదా 12వ పేరా(గ్రాఫు) వర్తించు ఉపాధి యొక్క ప్రతి కాంట్రాక్టు, అందులో ఫర్మ్‌కు బదులుగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క యజమానిగా ఉన్న విధముగానే, రిజిస్ట్రీకరణ తేదీన మరియు అప్పటి నుండి అమలులో ఉన్నట్లు కొనసాగవలెను.

ప్రస్తుతమున్న నియామకము, ప్రాధికార సంస్థ లేదా అధికారము.

14.(1) రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అమలులోఉన్న ఏదేని పాత్ర లేదా హోదాలోని ఫర్మ్ యొక్క ప్రతి నియామకము, పరిమితదాయిత్వ భాగస్వామ్యము నియామకము చేసినట్లుగానే ప్రభావము కలిగి ఉండి మరియు నిర్వహించబడవలెను.

(2) రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము ఫర్మ్‌కు ఒసగబడిన ఏదేని ప్రాధికారము లేదా అధికారము, ఆ తేదీ నుండి, అది పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు ఒసగబడినట్లుగానే ప్రభావము కలిగి ఉండి మరియు నిర్వహించబడవలెను.

7 నుండి 14 వరకు గల పేరా(గ్రాఫుల వర్తింపు.

15. ఏదేని ఆమోదము, అనుజ్ఞ లేదా లైసెన్సు జారీచేయబడిన ఇతర చట్టము క్రింది నిబంధనలకు లోబడి, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అమలులోఉన్నట్టి ఏదేని ఇతర చట్టము క్రింద ఫర్మ్‌కు జారీచేయబడి నట్టి ఆమోదము, అనుజ్ఞ లేదా లైసెన్సుకు 7 నుండి 14 వరకు గల (రెండింటితోసహా) పేరా(గ్రాఫుల నిబంధనలు వర్తించవలెను.

పరివర్తనకు పూర్వము ఫర్మ్ యొక్క దాయిత్వములు మరియు బాధ్యతలకు భాగస్వామి బాధ్యుడై ఉండుట.

16.(1) 7 నుండి 14 వరకు గల పేరా(గ్రాఫులలో (రెండింటిని కలుపుకొని) ఏమి ఉన్నప్పటికిని, పరిమితదాయిత్వ భాగస్వామ్యములోనికి పరివర్తన చెందిన ఫర్మ్ యొక్క ప్రతి భాగస్వామియు పరివర్తనకు పూర్వము కలిగిన లేదా కుదుర్చుకొన్న ఏదేని కాంట్రాక్టు నుండి ఉత్పన్నమైన ఫర్మ్ యొక్క దాయిత్వములు మరియు బాధ్యతలలో వ్యక్తిగతంగా (పరిమిత దాయిత్వ భాగస్వామ్యము సంయుక్తముగాను మరియు విడివిడిగాను) కొనసాగించవలెను.

(2) ఉప పేరా(గ్రాఫు (1)లో నిర్దేశించబడిన ఏదేని దాయిత్వము లేదా బాధ్యతను నెరవేర్చిన ఎవరేని అట్టి భాగస్వామి (అందుకు విరుద్ధముగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యముతో ఉన్న ఏదేని కరారుకు లోబడి) అట్టి విషయంలో సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యముతో సంపూర్ణముగా నష్టపూర్తిచేయించుకొనేందుకు హక్కు కలిగి ఉండును.

ఉత్తర ప్రత్యుత్తరాలలో పరివర్తన నోటీసు.

17.(1) రిజిస్ట్రీకరణ తేదీ తరువాత పదునాలుగు దినముల లోపు ప్రారంభమైనట్టి పన్నెండు మాసముల కాలావధి పాటు, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము జరిపే ప్రతి అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలలో ఈ క్రింది వాటిని కలిగి ఉండేటట్లు ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము సునిశ్చితము చేయవలెను, అవేవనగా:-

(ఎ) రిజిస్ట్రీకరణ తేదీ నుండి ఒక ఫర్మ్, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన జరిగినట్లు ఒక వివరణ; మరియు

(బి) పరివర్తన చెందిన ఫర్మ్ యొక్క పేరు మరియు వర్తించినట్లయితే దాని రిజిస్ట్రీకరణ సంఖ్య.

(2) ఉప పేరా(గ్రాఫు (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించునట్టి ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము, పదివేల రూపాయలకు తక్కువ కాని, అయితే ఒక లక్ష రూపాయల వరకు ఉండగల జరిమానాతోను మరియు వ్యతి(క్రమణ కొనసాగిన మొదటిదినము తరువాత (ప్రతి దినమునకు ఒక యాభై రూపాయలకు తక్కువకాని అయితే ఐదువందల రూపాయల వరకు ఉండగల తదుపరి జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

## మూడవ అనుసూచి

[56వ పరిచ్ఛేదమును చూడుము]

### ఒక ప్రైవేటు కంపెనీ నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

అర్థాన్వయం.

1. ఈ అనుసూచిలో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

1956లోని 1వ చట్టము

(ఎ) "కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 1956 యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (iii)లో నిర్వచించబడినట్టి ఒక ప్రైవేటు కంపెనీ అని అర్థము;

(బి) ఒక ప్రైవేటు కంపెనీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోనికి పరివర్తన చెందటానికి సంబంధించి "పరివర్తన" అనగా ఆస్తి అంతరణ, ఆస్తులు, హితములు, హక్కులు, విశేషాధికారములు, దాయిత్వములు, బాధ్యతలు మరియు ఈ అనుసూచిని అనుసరించి పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోని ఒక ప్రైవేటు కంపెనీకి అధీనబద్ధత అని అర్థము;

ప్రైవేటు కంపెనీలు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చెందడానికి పాత్రత.

2.(1) ఈ అనుసూచిలో పొందుపరచిన పరివర్తన ఆవశ్యకతలను పాటిస్తూ ఒక కంపెనీ, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చెందవచ్చును.

(2) ఈ క్రింద సందర్భములలో మాత్రమే ఈ అనుసూచిని అనుసరించి ఒక కంపెనీ పరిమితదాయిత్వ భాగస్వామ్యములోనికి పరివర్తన చెందడానికి దరఖాస్తు చేసుకొనవచ్చును-

(ఎ) ఆవశ్యకమైన లేదా దరఖాస్తు చేసే సమయములో అస్తిత్వములో ఉన్న లేదా అమలులో ఉన్న ఆస్తులకు భద్రతాపరమైన హితము లేనందున; మరియు

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు మరియు ఇతరులెవ్వరు కాకుండా పరివర్తన చెందిన కంపెనీ వాటాదారులందరినీ కలిగియున్నపుడు;

(3) అట్టి పరివర్తన జరిగిన మీదట, కంపెనీ, దాని వాటాదారులు, పరిమితదాయిత్వ భాగస్వామ్యముగా పరివర్తన చెందిన కంపెనీ మరియు ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు, వారికి వర్తించునట్టి ఈ అనుసూచి నిబంధనలకు బద్ధులై ఉండవలెను.

దాఖలు చేయదగు వివరణలు.

3. పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చెందు కంపెనీ, ఈ క్రింది వాటితో దాఖలు చేయుట ద్వారా రిజిస్ట్రారుకు దరఖాస్తు చేయవచ్చును-

(ఎ) ఈ క్రింది వివరము కలిగి ఉండి, కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి ప్రరూపము మరియు రీతిలో మరియు అట్టి రుసుముతో దానియొక్క సభ్యులందరి వివరణ, అవేవనగా:-

(i) కంపెనీ పేరు మరియు దాని రిజిస్ట్రీకరణ సంఖ్య;

(ii) కంపెనీ నిగమిత మొనర్చబడిన తేదీ; మరియు

(బి) 11వ పరిచ్ఛేదములో నిర్దేశించిన నిగమన దస్తావేజు మరియు వివరణ.

పరివర్తన యొక్క రిజిస్ట్రీకరణ.

4. 3వ పేరాగ్రాఫులో నిర్దేశించిన దస్తావేజులు స్వీకరించిన పిమ్మట, రిజిస్ట్రారు ఈ చట్టపు నిబంధనలు మరియు అందుచేయబడిన నియమములకు అధ్యదీనమై దస్తావేజులను రిజిస్టరు చేసి తాను నిర్ధారించునట్టి ప్రరూపములో రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును జారీ చేయవలెను ఆ ధ్రువ పత్రములో నిర్దిష్టపరచిన తేదీన మరియు అప్పటి నుండి, ఈ చట్టము క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రిజిస్టరు జేయబడినట్లు, పేర్కొనడం జరుగుతుంది:-

అయితే, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఆ పరివర్తనకి సంబంధించి, సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వివరములను కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను కంపెనీల చట్టము, 1956 యొక్క నిబంధనల క్రింద, రిజిస్ట్రీకరణ తేదీ నుండి పదునైదు దినములలోపల అది రిజిస్టరు చేయబడిన సంబంధిత కంపెనీల రిజిస్ట్రారుకు, రిజిస్ట్రీకరణ తెలియజేయవలసి ఉండును.

1956లోని 1వ చట్టము

రిజిస్టరు చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించవచ్చును.

5.(1) ఈ చట్టపు నిబంధనల క్రింద సమర్పించబడిన వివరములు లేదా ఇతర సమాచారముతో రిజిస్ట్రారు సంతృప్తి చెందని యెడల, ఈ అనుసూచిలో ఉన్నదేదియు ఏదేని పరిమితదాయిత్వ భాగస్వామ్యమును రిజిస్ట్రారు రిజిస్టరు చేయవలసి ఉండునని అన్వయించబడనవసరము లేదు:

అయితే, రిజిస్ట్రేషను చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించిన సందర్భములో ట్రిబ్యునలు సమక్షమున అప్పీలు చేయవచ్చును.

(2) రిజిస్ట్రారు ఏదేని ప్రత్యేకమైన సందర్భములో 3వ పేరాగ్రాఫులో నిర్దేశించిన దస్తావేజులను తాను ఉచితమని భావించునట్టి రీతిలో సత్యాపన చేయుటకై కోరవచ్చును.

రిజిస్ట్రీకరణ యొక్క ప్రభావము.

6. 4వ పేరాగ్రాఫు క్రింద జారీచేయబడినట్టి రిజిస్ట్రీరీకరణ ధ్రువపత్రములో నిర్దిష్ట పరచిన రిజిస్ట్రీకరణ తేదీన మరియు అప్పటి నుండి,-

(ఎ) ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడినట్టి రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములో నిర్దిష్ట పరచిన పేరుతో ఒక పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఉండవలెను;

(బి) కంపెనీలో నిహితమైన అన్ని సాకార (చర మరియు స్థిర) ఆస్తితోపాటు, నిరాకార ఆస్తి, కంపెనీకి సంబంధించిన అన్ని ఆస్తులు, హితములు, హక్కులు, విశేషాధికారములు, దాయిత్వములు, బాధ్యతలు మరియు కంపెనీ యొక్క పూర్తి అధీనబద్ధత పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు బదిలీ చేయబడి, తదుపరి పూచీ, చర్య లేదా కార్యము లేకుండానే అందు నిహితము కావలెను; మరియు

(సి) కంపెనీ విఘటనము చేయబడినట్లు భావించబడి మరియు కంపెనీల రిజిస్ట్రారు యొక్క రికార్డుల నుండి దానిని తొలగించవలెను.

ఆస్తికి సంబంధించిన రిజిస్ట్రీకరణ.

7. 6వ పేరాగ్రాఫు యొక్క ఖండము (బి)కి వర్తించు ఏదేని ఆస్తి ఏదేని ప్రాధికార సంస్థతో రిజిస్టరైన యెడల రిజిస్ట్రీకరణ జరిగిన తేదీ తరువాత సాధ్యమైనంత వెంటనే, పరివర్తనకి సంబంధించిన ప్రాధికార సంస్థ మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వివరములను సదరు ప్రాధికార సంస్థ నిర్ధారించునట్టి ప్రరూపములో మరియు అట్టి రీతిలో అధిసూచించుటకు, సంబంధిత ప్రాధికార సంస్థ కోరునట్టి అన్ని అవసరమైన చర్యలను తీసుకొనవలెను.

పెండింగులో ఉన్న ప్రొసీడింగులు

8. రిజిస్ట్రీకరణ తేదీ నాటికి ఏదేని న్యాయస్థానము లేదా ట్రిబ్యునలు లేదా ఇతర ప్రాధికార సంస్థ యొక్క సమక్షమున కంపెనీ ద్వారా లేదా దానిపైన ఉన్న అన్ని ప్రొసీడింగులు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ద్వారా లేదా దానిపై కొనసాగించబడవచ్చును, పూర్తి చేయబడవచ్చును మరియు అమలు చేయబడవచ్చును.

దోషస్థాపన, న్యాయిక నిర్ణయము ఉత్తర్వు లేదా తీర్పు కొనసాగింపు.

9. కంపెనీకి అనుకూలంగా లేదా వ్యతిరేకముగా ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునలు లేదా ఇతర ప్రాధికార సంస్థ యొక్క దోషస్థాపన, న్యాయిక నిర్ణయము, ఉత్తర్వు లేదా తీర్పు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ద్వారా లేదా దానికి వ్యతిరేకముగా అమలుపరచబడును.

ప్రస్తుతమున్న కరారులు.

10. రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము కంపెనీ కక్షిదారుగా ఉన్న ప్రతి కరారు, అందలి హక్కులు మరియు దాయిత్వములు అప్పగించబడినట్టి స్వభావము కలవి అయినను లేదా కాకున్నను, ఆ తేదీ నుండి-

(ఎ) కంపెనీకి బదులుగా అట్టి కరారుకు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కక్షిదారుగా ఉన్నట్లుగానే; మరియు

(బి) కంపెనీకి ఏదేని చేయబడు పనికి బదులుగా ఏదేని నిర్దేశము కొరకు రిజిస్ట్రీకరణ తేదీన మరియు అటు తరువాత పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు చేయబడిన నిర్దేశముగానే

అమలు కలిగి ఉండవలెను.

ప్రస్తుతమున్న కాంట్రాక్టులు మొదలగునవి.

11. కంపెనీకి సంబంధించి లేదా కంపెనీ కక్షిదారుగా ఉన్నపుడు రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అస్తిత్వములో ఉన్న అన్ని దస్తావేజులు, కాంట్రాక్టులు, పథకములు, బాండ్లు, కరారులు, దరఖాస్తులు పరక్రామ్య పత్రములు మరియు ఏర్పాట్లు ఆ తేదీన మరియు అప్పటి నుండి అవి పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు చెంది అమలులో ఉన్న వాటివలెనే కొనసాగవలెను మరియు కంపెనీకి బదులుగా పరిమితదాయిత్వ భాగస్వామ్యము పేరు వాటిలో ఉన్నట్లు లేదా అది అందు కక్షిదారుగా ఉన్నట్లుగానే దాని ద్వారా లేదా దానిపై అమలు చేయబడదగి ఉండును.

ఉపాధి కొనసాగింపు.

12. 10వ పేరాగ్రాఫు లేదా 11వ పేరాగ్రాఫు వర్తించు ఉపాధి యొక్క ప్రతి కాంట్రాక్టు, అందులో కంపెనీకి బదులుగా పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యజమానిగా ఉన్నట్లుగానే, రిజిస్ట్రీకరణ తేదీన మరియు అటు తరువాత అమలులో ఉన్నట్లు కొనసాగవలెను.

ప్రస్తుతమున్న నియామకము, ప్రాధికార సంస్థ లేదా అధికారము.

13.(1) రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అమలులో ఉన్న ఏదేని పాత్ర లేదా హోదాలోని కంపెనీ యొక్క ప్రతి నియామకము, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నియామకము చేసినట్లుగానే ప్రభావము కలిగి ఉండి మరియు నిర్వహించబడవలెను.

(2) రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము కంపెనీకి ఒసగబడిన ఏదేని ప్రాధికారము లేదా అధికారము, ఆ తేదీ నుండి అది పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నకు ఒసగబడినట్లుగానే ప్రభావము కలిగి ఉండి మరియు నిర్వహించబడవలెను.

6 నుండి 13 వరకు గల పేరాగ్రాఫుల వర్తింపు.

14. ఏదేని ఆమోదము, అనుజ్ఞ లేదా లైసెన్సు జారీచేయబడిన ఇతర చట్టము యొక్క నిబంధనలకు లోబడి, 6 నుండి 13 వరకు గల (రెండింటితోసహా) పేరాగ్రాఫుల నిబంధనలు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అమలులో ఉన్నట్టి ఏదేని ఇతర చట్టము క్రింద కంపెనీకి జారీచేయబడిన అట్టి ఆమోదము, అనుజ్ఞ లేదా లైసెన్సుకు వర్తించవలెను.

ఉత్తర ప్రత్యుత్తరాలలో పరివర్తన నోటీసు.

15.(1) రిజిస్ట్రీకరణ తేదీ తరువాత పదునాలుగు దినములలోపు ప్రారంభమైనట్టి పన్నెండు మాసముల కాలావధి పాటు, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము జరిపే ప్రతి అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలలో ఈ క్రిందివి ఉండేటట్లు ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము సునిశ్చితము చేయవలెను, అవేవనగా:-

(ఎ) రిజిస్ట్రీకరణ తేదీ నుండి ఒక కంపెనీ నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన జరిగినట్లు ఒక వివరణ; మరియు

(బి) పరివర్తన చెందిన కంపెనీ యొక్క పేరు మరియు దాని రిజిస్ట్రీకరణ సంఖ్య.

(2) ఉప పేరాగ్రాఫు (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించునట్టి ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పదివేల రూపాయలకు తక్కువకాని, అయితే ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు వ్యతిక్రమణ కొనసాగిన మొదటి దినము తరువాత ప్రతి దినమునకు యాభై రూపాయలకు తక్కువకాని, అయితే ఐదు వందల రూపాయల వరకు విస్తరించగల తదుపరి జరిమానాతోను శిక్షించబడదగి ఉండవలెను.

నాల్గవ అనుసూచి

[57వ పరిచ్ఛేదమును చూడుము]

## జాబితాలో చేర్చబడని పబ్లికు కంపెనీ నుండి పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

అర్థాన్వయము.

1. ఈ అనుసూచిలో సందర్భము ఇతర విధముగా కోరిననేతప్ప,-

(ఎ) "కంపెనీ" అనగా జాబితాలో చేర్చబడని పబ్లిక్ కంపెనీ అని అర్థము;

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి ఒక కంపెనీ పరివర్తన చెందటానికి సంబంధించి "పరివర్తన" అనగా ఆస్తి అంతరణ, ఆస్తులు, హితములు, హక్కులు, విశేషాధికారములు, దాయిత్వములు, బాధ్యతలు మరియు ఈ అనుసూచి నిబంధనలను అనుసరించి పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోని ఆ కంపెనీకి అధీనబద్ధత అని అర్థము;

1992లోని 15వ చట్టము

(సి) "జాబితాలో చేర్చబడిన కంపెనీ" అనగా భారత ప్రతిభూతుల మారక మండలి (వెల్లడించు మరియు పెట్టుబడిదారుని రక్షణ) మార్గదర్శక సూత్రములు, 2000లో నిర్వచించబడి మరియు భారత ప్రతిభూతుల మారక మండలి చట్టము, 1992 యొక్క 11వ పరిచ్ఛేదము క్రింద భారత ప్రతిభూతుల మారక మండలి ద్వారా జారీచేయబడినట్టి జాబితాలో చేర్చబడిన కంపెనీ అని అర్థము;

(డి) "జాబితాలో లేని పబ్లిక్ కంపెనీ" అనగా జాబితాలో చేర్చబడని కంపెనీ అని అర్థము;

కంపెనీ పరిమితదాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన.

2.(1) ఈ అనుసూచిలో పరివర్తన కొరకు పొందుపరచబడిన ఆవశ్యకతలను పాటిస్తూ ఒక కంపెనీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోనికి పరివర్తన చెందవచ్చును.

(2) అట్టి పరివర్తన జరిగిన మీదట, కంపెనీ యొక్క వాటాదారులు, అది పరివర్తన చెందిన పరిమితదాయిత్వ భాగస్వామ్యము మరియు సదరు పరిమితదాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు వారికి వర్తించదగు ఈ అనుసూచి యొక్క నిబంధనలకు బద్ధులై ఉండవలెను.

పరివర్తనకు పాత్రత.

3. ఈ అనుసూచి యొక్క నిబంధనలను అనుసరించి ఈ క్రింది సందర్భములలో మాత్రమే ఒక కంపెనీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యములోనికి పరివర్తన చెందడానికి దరఖాస్తు చేయవచ్చును-

(ఎ) దరఖాస్తు సమయము నాటికి అస్తిత్వములోనున్న లేదా అమలులో ఉన్న ఆస్తులకు భద్రతాపరమైన హితము లేనందున; మరియు

(బి) పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క భాగస్వాములు మరి ఇతరు లెవ్వరూ కాకుండా పరివర్తన చెందు కంపెనీ వాటాదారులందరిని కలిగి యున్నపుడు;

దాఖలు చేయవలసిన వివరణలు.

4. రిజిస్ట్రారుకు ఈ క్రింది పేర్కొనినవి దాఖలు చేయుట ద్వారా ఒక కంపెనీ పరిమిత దాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన చెందడానికి దరఖాస్తు చేయవచ్చును-

(ఎ) కేంద్ర ప్రభుత్వముచే విహితపరచునట్టి ప్రరూపము మరియు రీతిలో కంపెనీ వాటాదారులందరిచే ఈ క్రింది వివరములు కలిగిన ఒక వివరణను అట్టి రుసుముతో కలిపి సమర్పించవలెను, అవేవనగా:-

(i) కంపెనీ యొక్క పేరు మరియు దాని రిజిస్ట్రీకరణ సంఖ్య;

(ii) కంపెనీ నిగమితమొనర్చబడిన తేదీ; మరియు

(బి) నిగమన దస్తావేజు మరియు 11వ పరిచ్ఛేదము క్రింద నిర్దేశించిన వివరణ.

పరివర్తన యొక్క రిజిస్ట్రీకరణ.

5. 4వ పేరాగ్రాఫులో నిర్దేశించబడిన దస్తావేజు స్వీకరించిన మీదట, రిజిస్ట్రారు ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, దస్తావేజులను రిజిస్టరు చేసి తాను నిర్ధారించునట్టి ప్రరూపములో రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును జారీచేయవలసి ఉండును. అందులో నిర్దిష్టపరచిన తేదీన మరియు అప్పటి నుండి ఈ చట్టము క్రింద పరిమిత దాయిత్వ భాగస్వామ్యము రిజిస్టరు చేయబడినట్లు ధ్రువ పత్రములో పేర్కొనడం జరుగుతుంది:

అయితే, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఆ పరివర్తనకి సంబంధించి మరియు సదరు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వివరములను కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను కంపెనీల చట్టము, 1956 నిబంధనల క్రింద రిజిస్ట్రీకరణ తేదీ నుండి పదునైదు దినముల లోపల అది రిజిస్టరు చేయబడిన సంబంధిత కంపెనీల రిజిస్ట్రారుకు, తెలియజేయవలసి ఉండును.

1956లోని 1వ చట్టము

రిజిస్టరు చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించ వచ్చును.

6.(1) ఈ చట్టపు నిబంధనల క్రింద సమర్పించబడిన వివరములు లేదా ఇతర సమాచారముతో రిజిస్ట్రారు సంతృప్తి చెందని యెడల, ఈ అనుసూచిలో ఉన్నదేదియు ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యమును రిజిస్ట్రారు రిజిస్టరు చేయవలసి ఉండునని అన్వయించబడనవసరములేదు:

అయితే, రిజిస్ట్రేషను చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించిన సందర్భములో ట్రిబ్యునలు సమక్షమున అప్పీలు చేయవచ్చును.

(2) రిజిస్ట్రారు, ఏదేని ప్రత్యేకమైన సందర్భములో 4వ పేరాగ్రాఫులో నిర్దేశించిన దస్తావేజులను తాను ఉచితమని భావించునట్టి రీతిలో మరల సత్యాపన చేయుటకై కోరవచ్చును.

రిజిస్ట్రీకరణ యొక్క ప్రభావము.

7. 5వ పేరా(గ్రాఫు) క్రింద జారీచేయబడిన రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములో నిర్దిష్టపరచిన రిజిస్ట్రీకరణ తేదీన మరియు అప్పటి నుండి,-

(ఎ) ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడినట్టి, రిజిస్ట్రీకరణ ధ్రువపత్రములో నిర్దిష్టపరచిన పేరుతో ఒక పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ఉండవలెను;

(బి) కంపెనీలో నిహితమైన అన్ని సాకార (చర మరియు స్థిర) ఆస్తితోపాటు, నిరాకార ఆస్తి, కంపెనీకి సంబంధించిన అన్ని ఆస్తులు, హితములు, హక్కులు, విశేషాధికారములు, దాయిత్వములు, బాధ్యతలు మరియు కంపెనీ యొక్క పూర్తి అధీనబద్ధత పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు బదిలీ చేయబడి, తదుపరి పూచీ, చర్య లేదా కార్యము అవసరం లేకుండానే అందు నిహితము కావలెను; మరియు

(సి) కంపెనీ విఘటనము చేయబడినట్లు భావించబడి మరియు కంపెనీల రిజిస్ట్రారు యొక్క రికార్డుల నుండి దానిని తొలగించవలెను.

ఆస్తికి సంబంధించిన రిజిస్ట్రీకరణ.

8. 7వ పేరా(గ్రాఫు) యొక్క ఖండము (బి)కి వర్తించు ఏదేని ఆస్తి ఏదేని ప్రాధికార సంస్థతో రిజిస్టరైన యెడల రిజిస్ట్రీకరణ జరిగిన తేదీ తరువాత సాధ్యమైనంత వెంటనే, పరివర్తనకు సంబంధించిన ప్రాధికార సంస్థ మరియు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క వివరములను సదరు ప్రాధికార సంస్థ నిర్ధారించునట్టి ప్రరూపములో మరియు అట్టి రీతిలో అధిసూచించుటకు సంబంధిత ప్రాధికార సంస్థ కోరునట్టి అన్ని అవసరమైన చర్యలను తీసుకొనవలెను.

పెండింగులో ఉన్న ప్రొసీడింగులు.

9. రిజిస్ట్రీకరణ తేదీ నాటికి ఏదేని న్యాయస్థానము లేదా ట్రిబ్యునలు లేదా ఇతర ప్రాధికార సంస్థ యొక్క సమక్షమున కంపెనీ ద్వారా లేదా దానిపై ఉన్న అన్ని ప్రొసీడింగులు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము ద్వారా లేదా దానిపై కొనసాగించబడును, పూర్తి చేయబడును మరియు అమలుచేయబడును.

దోషస్థాపన, న్యాయిక నిర్ణయము ఉత్తర్వు లేదా తీర్పు కొనసాగింపు.

10. కంపెనీకి అనుకూలంగా లేదా వ్యతిరేకముగా ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునలు లేదా ఇతర ప్రాధికార సంస్థ యొక్క దోషస్థాపన, న్యాయిక నిర్ణయము ఉత్తర్వు లేదాతీర్పును పరిమితదాయిత్వ భాగస్వామ్యము ద్వారా లేదా దానిపై అమలుపరచబడును.

ప్రస్తుతమున్న కరారులు.

11. రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము కంపెనీ కక్షిదారుగా ఉన్న ప్రతి కరారు, అందలి హక్కులు మరియు దాయిత్వములు అప్పగించబడినట్టి స్వభావము కలవి అయినను లేదా కాకున్నను, ఆ తేదీ నుండి-

(ఎ) కంపెనీకి బదులుగా అట్టి కరారుకు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము కక్షిదారుగా ఉన్నట్లుగానే; మరియు

(బి) దేని గురించి అయినను కంపెనీకి చేయబడు ఏదేని పనికి బదులుగా ఏదేని నిర్దేశము కొరకు, రిజిస్ట్రీకరణ తేదీన మరియు అటు తరువాత పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు చేయబడిన నిర్దేశముగానే,

అమలుకలిగి ఉండవలెను.

ప్రస్తుతమున్న కాంట్రాక్టులు మొదలగునవి.

12. కంపెనీకి సంబంధించి లేదా కంపెనీ కక్షిదారుగా ఉన్నపుడు, రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అస్తిత్వములో ఉన్న అన్ని దస్తావేజులు, కాంట్రాక్టులు, పథకములు, బాండ్లు, కరారులు, దరఖాస్తులు పరికామ్య పత్రము మరియు ఏర్పాట్లు ఆ తేదీన మరియు అటు తరువాత అవి పరిమితదాయిత్వ భాగస్వామ్యమునకు చెంది అమలులో ఉన్న వాటివలెనే కొనసాగవలెను. మరియు కంపెనీకి బదులుగా పరిమితదాయిత్వ భాగస్వామ్యము పేరు వాటిలో ఉన్నట్లు లేదా అది అందు కక్షిదారుగా ఉన్నట్లుగానే దాని ద్వారా లేదా దానికి వ్యతిరేకముగా అమలుచేయబడదగి ఉండును.

ఉపాధి కొనసాగింపు.

13. 11వ పేరాగ్రాఫు లేదా 12వ పేరాగ్రాఫు వర్తించు ఉపాధి యొక్క ప్రతి కాంట్రాక్టు, అందులో కంపెనీకి బదులు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యజమానిగా ఉన్నట్లుగానే, రిజిస్ట్రీకరణ తేదీన మరియు అటు తరువాత అమలులో ఉన్నట్లు కొనసాగవలెను.

ప్రస్తుతమున్న నియామకము, ప్రాధికార సంస్థ లేదా అధికారము.

14.(1) రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహితపూర్వము అమలులో ఉన్న ఏదేని పాత్ర లేదా హోదాలోని కంపెనీ యొక్క ప్రతి నియామకము పరిమిత దాయిత్వ భాగస్వామ్యము నియామకము చేసినట్లుగానే ప్రభావము కలిగి ఉండి మరియు నిర్వహించబడవలెను.

(2) రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము కంపెనీకి ఒసగబడిన ఏదేని ప్రాధికారము లేదా అధికారము, ఆ తేదీ నుండి అది పరిమిత దాయిత్వ భాగస్వామ్యమునకు ఒసగబడినట్లుగానే ప్రభావము కలిగి ఉండి మరియు నిర్వహించబడవలెను.

7 నుండి 14 వరకు గల పేరాగ్రాఫుల వర్తింపు.

15. ఏదేని ఆమోదము, అనుజ్ఞ లేదా లైసెన్సు జారీ చేయబడిన ఏదేని ఇతర చట్టము యొక్క నిబంధనలకు లోబడి, 7 నుండి 14 వరకు గల (రెండింటితో సహా) పేరాగ్రాఫుల నిబంధనలు పరిమిత దాయిత్వ భాగస్వామ్యము యొక్క రిజిస్ట్రీకరణ తేదీకి అవ్యవహిత పూర్వము అమలులో ఉన్నట్టి ఏదేని ఇతర చట్టము క్రింద కంపెనీకి జారీచేయబడిన అట్టి ఆమోదము, అనుజ్ఞ లేదా లైసెన్సుకు వర్తించవలెను.

ఉత్తర ప్రత్యుత్తరాలలో పరివర్తన నోటీసు.

16.(1) రిజిస్ట్రీకరణ తేదీ తరువాత పదునాలుగు దినములలోపు ప్రారంభమైనట్టి పన్నెండు మాసముల కాలావధిపాటు, పరిమిత దాయిత్వ భాగస్వామ్యము జరిపే ప్రతి అధికారిక ప్రత్యుత్తరాలలో ఈ క్రిందివి ఉండేటట్లు, ఆ పరిమితదాయిత్వ భాగస్వామ్యము సనిశ్చితము చేయవలెను; అవేవనగా:-

(ఎ) రిజిస్ట్రీకరణ తేదీ నుండి, ఒక కంపెనీ నుండి పరిమితదాయిత్వ భాగస్వామ్యము లోనికి పరివర్తన జరిగినట్లు ఒక వివరణ; మరియు

(బి) పరివర్తన జరిగిన కంపెనీ యొక్క పేరు మరియు దాని రిజిస్ట్రీకరణ సంఖ్య.

(2) ఉప పేరా(గాఫు (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించునట్టి ఏదేని పరిమిత దాయిత్వ భాగస్వామ్యము పదివేల రూపాయలకు తక్కువకాని, అయితే ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు వ్యతిక్రమణ కొనసాగిన మొదటి దినము తరువాత ప్రతి దినమునకు యాభై రూపాయలకు తక్కువకాని, అయితే ఐదువందల రూపాయల వరకు విస్తరించగల తదుపరి జరిమానాతోను శిక్షించబడదగి ఉండవలెను.

జి. నారాయణ రాజు,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.